వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం1, జనవరి,2023 16 పేజీలు



## క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా 16లో..

## పంచాయతీ రోడ్లు
# అద్దంలా ఉండాలి

2 లో..



పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

వర్షం పడే నాటికి రోడ్ల మీద గుంత కనిపించొద్దు

దెబ్బతిన్న రోడ్లన్నీ బాగు కావాలి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి,హన్మకొండ: రాష్ట్రంలో పంచాయతీ రోడ్లు అద్దంలా ఉండాలని, వర్షాకాలంలో మొదటి వర్షం పడేటప్పటికి ఏ ఒక్క రోడ్డు మీద గుంత కనిపిచవద్దని దెబ్బతిన్న రోడ్లన్ని బాగు కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు.

## సాయి సహస్ర రైస్ మిల్లులో
# భారీ కుంభకోణం




2 లో..

అధికారుల కళ్లు కప్పి ధాన్యం అమ్ముకున్న మిల్లర్

రూ.8 కోట్ల సి.ఎం.ఆర్ వడ్లు అమ్ముకున్న వైనం.

క్రిమినల్ కేసు నమోదు చేసిన ములుగు పోలీసులు

రెవెన్యూ రికవరీ యాక్టు నమోదు చేసిన టాస్క్‌ఫోర్స్

నోటీసులు జారీచేసిన జిల్లా సివిల్ సప్లై అధికారులు

ములుగు, ప్రభాతవార్త: ములుగు జిల్లాలోనే అతిపెద్ద భారీ కుంభకోణం జిల్లా కేంద్రంలోని జీవంతరావు పల్లె రోడ్డులో ఉన్న సాయి సహస్ర రైస్ మిల్లులో జరిగింది. ఏకంగా రూ. 10 కోట్ల విలువ చేసే ధాన్యం అక్రమంగా అమ్ముకొని మిల్లు యాజమాన్యం సొమ్ము చేసుకున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న రైస్ మిల్లు లో ఇంత జరుగుతున్న పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మిల్లర్ ధాన్యం ఆడించి బియ్యం అమ్ముకొని అక్రమార్జనకు పాల్పడ్డాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంలా, చెరువులోని నీళ్లు చెరువు వెనుకాల పడ్డ చందంలా అధికారుల తీరు ఉంది. మిల్లును తనిఖీ చేయడం, అధికారులు నోటీసులు జారీ చేయడం, మిల్లు యాజమాన్యం స్పందించకపోవడంతో సివిల్ సప్లై కార్పోరేష్ న్ మిల్లుపై చర్యల నిమిత్తం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయింది.

## గ్రామపంచాయతీ సిబ్బంది సేవలు భేష్

ములుగు, ప్రభాతవార్త : ములుగు గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అభినందనలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతి ఆవరణలో సర్పంచ్ బండారి నిర్మల అధ్యక్షతన నిర్వహించిన పంచాయతీ సిబ్బంది అధికారులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



16లో..

## ఆటోను ఢీకొట్టిన గ్రానైట్‌లారీ
### ఇద్దరు మృతి ఒకరి పరిస్థితి విషమం

కురివి, ప్రభాతవార్త మహబూబాబాద్ నుండి మరిపెడవైపుగా వెళుతున్న గ్రానైట్ లారీ కురివివైపుగా వస్తున్న ఆటోను సోమ్లాతండవద్ద ఢీకొటడంతో ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ యంజియంకు మెరుగైన వైద్యం కోసం తరలించారు.

2 లో..





# సాయి సహస్ర రైస్ మిల్లులో భారీ కుంభ కోణం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలో హైదరాబాద్ నుండి టాస్క్ ఫోర్స్ అధికారులు ఆర్.ఆర్ యాక్టు నమోదు చేయడం జరిగింది. అధికారులు చేసిన ఈ చర్యల ఫలితం ఏ మేరకు ఉంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటైన సాయి సహస్ర రైస్ మిల్లులో మొదట ఐదుగురు పార్ట్నర్స్ తో నిర్వహణ జరిగింది. మిల్లులో ఎన్నో అవకతవకలు, పార్ట్నర్స్ మధ్య గొడవల కారణంగా కొద్దికాలంలోనే పార్ట్నర్లు విడిపోయారు. ఆ తరువాత మిల్లును వేలం పాటలో ఓ వ్యాపారి దక్కించుకున్నారు.

మిల్లు ఓనర్ గా జంగం సీతారావు ఉండగా వర్కింగ్ పార్ట్నర్ గా ఆయన కుమారుడు జంగం మహేందర్ రావు వ్యవహరిస్తున్నారు. సాయి సహస్ర మిల్లును దక్కించుకున్న సంవత్సరం నుండి సిఎంఆర్ వడ్లకు అనుమతి రావడంతో మిల్లును నిర్వహణ జరుపుతున్నారు. అయితే 2019-2020 సంవత్సరానికి గాను 13,067 మెట్రిక్ టన్నుల ధాన్యం అలాట్ కాగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి దిగుమతి చేసుకున్నారు. ఈ ధాన్యం ఆడిస్తే 8,872 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉండగా, అందులో మిల్లు యాజమాన్యం 6,010 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేశారు. అయితే మిగతా 2,861 మెట్రిక్ టన్నుల బియ్యం బాకీ ఉండగా సదరు మిల్లు యాజమాన్యం అట్టి బియ్యాన్ని కాజేశారు. ఇట్టి బియ్యం విలువ రూ. 8 కోట్ల 87 లక్షల రూపాయలు ఉంటుండగా అట్టి బియ్యాన్ని అక్రమంగా అమ్ముకొని మిల్లర్ చేతులెత్తేశాడు. దీనికి ఫెనాల్టీ 25 శాతం ఉండగా అట్టి డబ్బుల విలువ రూ. 2 కోట్ల 21 లక్షా 76 వేలు అదనంగా పడింది. ఈ మొత్తానికి 12 శాతం వడ్డి చెల్లించాల్సి ఉండగా అట్టి డబ్బులు మొత్తం రూ. 1 కోటి 22 లక్షల 19 వేలు ఉంది. మొత్తం ప్రభుత్వానికి సదరు మిల్లు యాజమాన్యం రూ. 12 కోట్ల 30 లక్ష 23 వేలు సివిల్ సప్లైకి బాకీ గా ఉన్నారు. మిల్లులోని ధాన్యం, బియ్యం అక్రమ అమ్మకాల విషయం తెలుసుకున్న అధికారులు మిల్లు యాజామాన్యం పై క్రిమినల్ కేసు, రెవెన్యూ రికవరీ యాక్ట్ కేసు కావడం తో సదరు మిల్లు యజమాని కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ములుగు తహసీల్దార్ కార్యాలయం నుండి తహసీల్దార్ సత్యనారాయణ స్వామి మిల్లుకు తాళం వేసేందుకు వెళ్లగా సదరు మిల్లు యజమాని కొంత సమయం అడిగినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో మిల్లు యజమానికి నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం అక్రమంగా అమ్ముకొని కోట్లాది రూపాయలు కాజేయడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. సొమ్మును కాజేసి ధాన్యాన్ని అక్రమంగా అమ్ముకున్న మిల్లర్ పై సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని లేనట్లయితే రానున్న రోజుల్లో మరికొంత మంది ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

# పంచాయతీ రోడ్లు అద్దంలా ఉండాలి



(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి కేసిఆర్ ఇటీవల రాష్ట్రంలోని రోడ్ల మీద సమీక్ష చేసి రోడ్లపై గుంతలు ఉండకుండా, రోడ్లన్నీ బాగుండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో వరుసగా సమీక్షలు చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం మరోసారి రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలోని మంత్రి చాంబర్లోత అన్ని జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్లతో నేడు సమావేశమయ్యారు. అనంతరం అన్ని జిల్లాల కలెక్టర్లు, అదరపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లు, మండల పంచాయతీ ఆఫీసర్లు, డీఆర్డీవో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొదటగా అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచనల మేరకు అధికారులు, సిబ్బంది బాగా పనిచేయడం వల్ల మన శాఖకు మంచి పేరు వచ్చిందని, తీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయని గుర్తు చేశారు. ఈ స్ఫూర్తిని ఇదేవిధంగా కొనసాగించాలని కోరారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కావాలని రాష్ట్రానికి నిధుల విడుదల చేరుకోవడం వల్ల ఆర్థికంగా కొంత ఇబ్బంది ఏర్పడిందన్నారు. మనకు కేంద్రం నుంచి 1100 కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా ఇవ్వడం లేదన్నారు. రైతు కల్లాల కోసం 151 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం తప్పుగా భావించి మనకు రావాల్సిన 1100 కోట్ల రూపాయలను, కేంద్రం ఆపడాన్ని విమర్శించారు. ఈ విషయాన్ని అధికారులు, సర్పంచ్లు అర్థం చేసుకోవాలని చెప్పారు. కేంద్రం ఇస్తున్న గ్రాంట్కు సమానంగా గ్రాంట్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణనే అన్నారు. సర్పంచ్లకు అన్ని విధాల అధికారులు ఇవ్వాలన్నారు. కొంత మంది సర్పంచ్లు కూడా ప్రభుత్వం చేస్తున్న పనులను గుర్తించకుండా అనవసరంగా బిజెపి ట్రాప్లో పడి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పంచాయతీలకు గత 8 ఏండ్లలో వచ్చిన నిధులు అంతకు ముందు 50 ఏళ్లలో కూడా రాలేదన్నారు. ప్రతి నియోజకవర్గాన్ని ఐదు కోట్ల రూపాయలతో రోడ్ల ప్రతిపాదనలు ఇవ్వాలన్న జాబితా వెంటనే ఇవ్వాలని ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కార్యదర్శి సందీప్, సుల్తానియా, ఇంజనీర్, ఇన్చీఫ్, సంజీవరావు, కమీషనర్, హనుమంతరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో ముక్కోటి ఏర్పాట్లు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా మండలపరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు విచ్చేసే భక్తుల కొరకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాదాయ శాఖ, గ్రామపంచాయతీ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. జనవరి 01వ తేదీన శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం సందర్భంగా గోదావరి నదీ తీరాన హంస వాహనాన్ని సిద్ధం చేశారు. అలాగే జనవరి 02 ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్,



క్లోరినేషన్ పనులను నిర్వహించారు. పుష్కరఘాట్‌లను శుభ్రం చేసి తాత్కాలిక డ్రెస్సింగ్ రూంలు, తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో గోదావరి నదీతీరం వద్ద భక్తులు పుణ్యస్నానం ఆచరించే సమయంలో ఎటువంటి ప్రమాదాలు సంభవించ చకుండా హెచ్చరిక బోర్డులను, వలలను ఏర్పాటు చేశారు. అలాగే గజ ఈతగాళ్ళను కూడా సిద్ధంగా ఉంచారు. దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావులు ప్రతిరోజు పర్ణశాలలో జరుగుతున్న ఏర్పాట్లపై పర్యవేక్షించారు. ముక్కోటికి పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.



# ఆటోను ఢీకొట్టిన గ్రానైట్‌లారీ











(మొదటి పేజీ తరువాయి..)

వివరాలు ఇలా ఉన్నాయి ఇనుగుర్తినుండి మహబూబాబాద్ మీదుగా మరిపెడవైపుగా శనివారం రాత్రి 8గంటల సమయంలో వెళ్లుతున్న గ్రానైట్‌లారీ చిన్న గూడూరుమండలం మంగోళిగూడెంకు చెందిన 8మంది ఆటోలో కురివివైపుగా వస్తుండగా సోమ్లాతండవద్ద గ్రానైట్ లారీ అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది దీంతో లారీపై ఉన్న గ్రానైట్ బండలు ఒక్కసారిగా జారీ ఆటోపై పడటంతో ఇద్దరు మృతి చెందారు చనిపోయిన వారిలో యాకాలపు శ్రీకాంత్ (40) ఉండగా బానోత్ సుమన్ (28) ఏరియాహస్పటల్‌కు తీసుకువచ్చిచికిత్స కొనసాగిస్తుండగానే మృతి చెందాడు. గ్రానైట్ బండలు మీదపడటంతో మిగతావారికి కూడా తీవ్రగాయలుఅయ్యాయి ఇందులోదనిక్యాల నవీన్ పరిస్థితి విషమంగా మారడంతో వెంటనే వరంగల్ యంజియంకుతరలించారు మిగతవారికి లింగపల్లి రాంబాబు, బానోత్‌రాము, సునావత్‌వీరన్న, బొద్దుశేఖర్‌తోపాటు మరొక్కరికి ఏరియాఆస్పత్రిలోనే చిత్స కొనసాగిస్తున్నారు.

# కొత్త ఆశయాలతో స్వాగతం పలుకుదాం

**కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:**

పాత ఏడాదికి గుడ్‌బై చెప్పి కొత్త సంవత్సరానికి ఉప్పొంగిన ఉత్తేజం, ఉత్సాహంతో స్వాగతం పలుకుతూ ఇంటిల్లిపాది ఆనందం, సంతోషంతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు యావత్ తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శనివారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్ష తెలిపారు. గతానికి స్వస్తి పలికి, కొత్త ఏడాదికి స్వాగతం పలుకుదామని, ప్రతీ ఒక్క కుటుంబం నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆర్థిక పుష్టితో జీవించాలని ఆకాంక్షించారు. కేసీఆర్ మార్గనిర్దేశంతో రాష్ట్ర మెడికల్ బోర్డు తాజాగా, 5402 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు.

## నూతన సంవత్సర వేల ప్రజలకు అజార ఆరోగ్య కానుక

పోచమ్మమైదాన్,ప్రభాతవార్త:

నగర ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నూతన సంవత్సరం వేళ అజారలో పూర్తి బాడి చెకప్‌కు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించారు. రూ.17420 తో మొత్తం బాడీ చెకప్ ఆజార హాస్పిటల్‌లో కేవలం 4999 రూ.గా నిర్వహించబడుతున్నాయన్నారు. నూతన సంవత్సరం వేల ములుగు రోడ్డులోని అజార లో 2023 సంవత్సరంలో జనవరి 2 నుండి 31 వరకు ఈ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయని యాజమాన్యం తెలిపింది. ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు సమీప జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 0870-2959555, 0870-2950555, 9391009701 లలో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## పాత్‌ఫైండర్ హైస్కూల్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త



పట్టణంలోని ఫాత్‌ఫైండర్ హైస్కూల్‌లో శనివారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం విద్యార్జుతలు, ఉపాధ్యాయులు కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరపస్పాండెంట్ గోనెల రజిత, బిక్షపతి, ఇంచార్జి ప్రిన్సిపాల్ దొమ్మటి అనూష, రేణుక, విజయలక్ష్మి, శ్వేత, సుకన్య, రజిత, బ్రహ్మయ్య, సదానందం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

**సిద్దార్థలో నూతన సంవత్సర వేడుకలు...**

చెన్నారావుపేటలోని సిద్దార్థ మౌస్కూల్‌లో శనివారం నూతన సంవత్సర వేడుకలు చేపట్టారు. 2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పాఠశాల హెచ్‌ఎం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జక్కుల జగదీశ్వర్, బొనగారి రమేష్‌గౌడ్, వీరాచారి, భద్రు, వెంకటేశ్వర్లు, గణేష్, వేణు, నవీన్, ప్రదీప్‌కుమార్, విష్ణు, సుకన్న, సృజన, కొండపర్తి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెలిలో....**

ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముందుగానే మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి ఇంగ్లీషుమీడియం పాఠశాలలో యాజమాన్యం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడుకోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికి కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉషామేరి, కరస్పాండెంట్ రెడ్డిమాస్ మరియాదాస్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**-ఇద్దరిపై కేసు నమోదు**

చిట్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణప్రసాద్ తెలిపారు. భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన మేకల స్టాలిన్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా జడల్‌పేట మూలమలుపు వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. డ్రైవర్‌తో పాటు ఓనర్ బండి సునీల్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో సిద్ధార్థ, లాల్‌సింగ్‌లు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన శ్రీధర్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని ఎంపీపీఎస్ అంజనాపురం పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను రాష్ట్ర టిఎస్‌ఈడబ్ల్యూఐడీఎస్ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి శనివారం సందర్శించారు. అదేవిధంగా పిల్ల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మన ఊరు మన బడి పూర్తిస్థాయిలో అయినందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అబినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాశాఖ అధికారి సోమశేఖర్‌శర్మ, సెక్టోరియల్ అధికారులు నాగరాజు, శేఖర్, సైదులు, సతీష్, ప్రధానోపాధ్యాయులు, అంజనాపురం సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న సహృదయ సేవా ఫౌండేషన్

**-నిరుపేద కుటుంబానికి వైద్యఖర్చుల నిమిత్తం రూ.20వేలు ఆర్థిక సహాయం**

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సారపాకకు చెందిన బాజీ కుమార్తె ఎస్కే హుస్సేన్‌బీకు నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని లేదంటూ పాప ప్రాణాలకు ప్రమాదమని వైద్యులు సూచించారు. వైద్యంకు లక్షరూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలపడంతో నిరుపేద కుటుంబానికి చెందిన బాజీ కన్నీరుమున్నీరు అవ్వడంతో విషయం తెలుసుకున్న సహృదయ సేవా ఫౌండేషన్ ఫౌండర్ తల్లుబెల్లి సునీత రూ.20వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా బాజీ కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ ఫౌండర్ కుమ్మరపల్లి నాగరాజు, దిశ ప్రొటెక్షన్ సభ్యురాలు గంతకోరు ఉమా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 10కేజీల భారీ కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు, అధ్యాపకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో విద్యార్థులందరికి మేలు జరగాలని, విద్యార్థులు మంచి విజయాలకు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆహ్లాదంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామివారికి పూజలు నిర్వహించిన ఉపసర్పంచ్ ఝాన్సీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం ఇస్కాన్ టెంపుల్ నుండి వచ్చిన శ్రీసీతారాముల రథం నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామంలో ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ రథయాత్రలో ఉపసర్పంచ్ యడమకంటి ఝాన్సీలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు, తదితర పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

ఎలుకతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 31:



మండలములోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్దిని విద్యార్దులు ఒకటవ తారీకు ఆదివారం కావడంతో అడ్వాన్స్ గా 31 డిసెండర్ 2022 వెళ్తూ నూతన సంవత్సర వేడుకలు సంబరాలు ఆయా పాఠశాలలో విద్యార్దిని విద్యార్దులు కేకులు కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు సాల్మన్ సర్ శ్రీనివాస్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వ ఆదుకోవాలి

భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31:



పేద భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ముత్యం అశోక్ అన్నారు. శనివారం రోజున పాత్రికేయుల సమావేశంలో నిరుపేద భవన నిర్మాణ కార్మికులను డబుల్ బెడ్ రూమ్ తో పాటు ఆర్థిక సహయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ కార్మికులు తప్పకుండా లేబర్ కార్డులు తీసుకోవాలని ప్రభుత్వం ఇచ్చే లేబర్ కార్డు తీసుకోని పథకాల అర్హులు కావాలని కార్మికులను కోరారు. భవన నిర్మాణ కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త సంవల్సరంలో అందరూ కొత్త ఆలోచనతో బాగుండాలని అన్నారు.

## బైరి నరేష్ ను అరెస్ట్ చేసిన పోలీసులు

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 31:



అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారత నాస్తిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఓయు విద్యార్థి బైరి నరేష్ ను కమిషనరెట్ పరిధిలోని ఓహోటల్ లో ఉన్నట్లు సమాచారం అందుకుని అరెస్టు చేసి కొడంగల్ కు తరలిచినట్లు సమాచారం. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాల ప్రకారం వికారాబాద్ జిల్లా కొండగల్ మండలం రావులపల్లిలో ఈ నెల 19న జరిగిన ఓ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి పై నరేష్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అయ్యప్ప భక్తులు, హిందు బందువులు ఆందోళన చేపట్టారు, నరేష్‌పై రాష్ట్రంలో భక్తులు పలు పోలీస్ స్టేషన్లో ఇప్పటివరకు 16 చోట్ల కేసులు నమోదు అయినట్లు ఈ కారణంగానే నరేష్‌ను అరెస్ట్ చేసి కొడంగల్ కు తరలించినట్లు తెలుస్తుంది.

## విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి

ఖానాపురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతిచెందిన సంఘట మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పరుచూరి నరేంద్ర అనే రైతు గేదె మట్లబావి సమీపంలో ఉన్న పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తున క్రమంలో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందిని విషయం తెలుసుకున్న ఎంపిపి ప్రకాష్‌రావు, రైతు నరేంద్ర, ఏఈ, బొప్పిడి పూర్ణచందర్‌రావు, మాజీ ఎంపిటిసి పులునాయక్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గేదె విలువ లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

పరకాల వార్త

# హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన బైరీ నరేష్‌ను శిక్షించాలి

**-కాటారం కూడలిలో అయ్యప్ప స్వాముల ధర్నా, రాస్తారోకో**

**-బైరీ నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్**



కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన బైరీ నరేష్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో శనివారం అయ్యప్ప దీక్షాపరులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. విష్ణు, అయ్యప్ప, హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరీ నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఎవరు ఇలాంటి ప్రయత్నాలు చేసినా వారికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. హిందువుల జోలికి వస్తే ఇకపై తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈధర్నా, నిరసన కార్యక్రమంలో శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షులు బచ్చు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి పీచార రామకృష్ణ రావు, కమిటీ ప్రతినిధులు పెండ్యాల రంజిత్ కుమార్, గురుస్వాములు మద్ది నవీన్, బొమ్మ ప్రభాకర్ రెడ్డి, వసుల రంచంద్రం, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, ముప్పమల్ల సత్యం, మేకల అశోక్ తదితరులు అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్టు

రాయపర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఅండ్‌కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్లో జరుగుతున్న అవకతవకలపై యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు ఛలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా యూత్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండి. మహమూద్, పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్‌యాదవ్, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, టౌన్ ఉపాధ్యక్షులు కుంట రాజు, రాయపర్తి, యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, మండల నాయకులు, గారే బిక్షపతి, గుగులోతు విజయ్‌నాయక్, కనరబోయిన రాజు, ఫెరోజ్‌ఖాన్, చేగొండ సాయి, రియాజ్, జమ్ముల శేఖర్‌లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## వెంకటాపురం పద్మశాలి గ్రామ కమిటీ ఎన్నిక

దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం గ్రామంలో పద్మశాలి నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా గోరంటాల లింగమూర్తిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం అనంతరం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షుడిగా దూలం ఆనంద్, కార్యదర్శి అమంచసోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి మాటేటి యువరాజు, కోశాధికారి మాటేటి సంతోష్, కమిటీ సభ్యులుగా అడ్డగట్ల ముత్యాలు, మాటేటి వీరస్వామి, కూచన సాంబయ్య, బంక కుమారస్వామి, మాటేటి సదానందంలను ఎన్నుకున్నారు.

## కల్లెడ ఆర్‌డీఎఫ్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పర్వతగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఆర్డీఎఫ్ కల్లెడ పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. విద్యార్థులచే గ్రీటింగ్ కార్డులను సొంతంగా తయారు చూయడం జరిగిందని విద్యార్థులు వాటిని చాలా అందంగా తయారు చేసి రంగులు వేసి ఆకర్షణీయంగా తయారు చేశారు. దీని పిల్లల యొక్క సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించారు. గ్రీటింగ్‌ను పిల్లలు తమ యొక్క తల్లిదండ్రులకు అందించాలని పాఠశాల కరస్పాండెంట్ ఆర్ అశోకచారి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాస్, ఉప ప్రధానోపాధ్యాయులు జీ.మహేందర్, ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

రాయపర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంది ఎర్రబెల్లి దయాకరరావు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని మైలారం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు సీహెచ్ లలిత(60వేలు), ఏ.సాయిలు(42వేలు), ఎండి, సర్వర్‌బీ(34 వేలు), ఎం.హైమావతి(15వేలు) పంపిణీ చేశారు. మాట్లాడుతూ నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి అన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలి

**-కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేయాలని కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కాటారం మండలంలోని ధన్వాడలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో 11మంది విద్యార్థులకు ఆరుగురు మాత్రమే హాజరైనట్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం సరఫరా చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైనులా నాటిన మొక్కలను పరిశీలించి చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటించాలని, నాటిన ప్రతి మొక్క బతికే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శికి ఉమాదేవి సూచించారు. అంగన్‌వాడీ టీచర్, ఆయా, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయం

**-బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**-ఒడిపిలవంచలో 100మంది బిజెపిలో చేరిక**

కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలో సుమారు 100మంది బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారే. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రధాని మోదీ ప్రభుత్వం పేద, బడుగుల అభ్యున్నతి కోసం పని చేస్తుందన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్రం నిధులతోనేని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దళిత బంధు పేరు చెప్పి అందరినీ సిఎం కేసిఆర్ మోసం చేస్తున్నట్లు ఆరోపించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, ఎంపిటీసీ, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి సకినారం శ్రీహరి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు నడిగోట శ్రీవాణి, ఓబిసి మండల అధ్యక్షులు జిల్లెల్ల శ్రీశైలం, నాయకులు వేముల లింగయ్య, ఉడుముల వెంకట్ రెడ్డి, వేముల రమేష్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**-టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్**

నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త



అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐ అండ్ కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్లో జరుగుతున్న అవకతవకలపై యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు ఛలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులను నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించిన తీరును పూర్తిగా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ అన్నారు.

చెన్నారావుపేటలో...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతితో పాటు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడడంతో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎఐసిసి సభ్యుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ప్రగతి భవని ముట్టడికి వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులను అర్ధరాత్రి నుండే పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు జరగడంతో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి మానవ హక్కులను హరించడమే కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని వారు పేర్కొన్నారు.

# పురుగుల మందు తాగి ఉపసర్పంచ్ ఆత్మహత్య

కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ బాల్నే తిరుపతి(34) శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. రూ.11లక్షలతో రైతు వేదిక నిర్మాణం, ఇతర పనులు చేసినట్లు సర్పంచ్ రాజమౌళి తెలిపారు. పంచాయతీ బిల్లులు రాకపోవడంతో ఉపసర్పంచ్ తిరుపతి తీవ్ర మనస్తాపానికి లోనై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుని భార్య కొన్ని నెలల క్రితం మరణించినట్లు తెలిపారు. మృతుడు తిరుపతి ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. తల్లిదండ్రులను కోల్పోవడంతో పిల్లల రోదనలు మిన్నంటాయి. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.



# కోచ్ ఫ్యాక్టరీపై బిజెపి ద్వంద వైఖరి

**కేంద్రంలో అధికారంలో ఉండి**

**ధర్నాలు హాస్యాస్పదం**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ**

**సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*




ఖాజిపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై బిజెపి ద్వంద వైఖరి అవలంభిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో హనుమకొండ జిల్లాలోని పార్టీ శాఖ కార్యారద్శుల సమావేశం జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉండి జిల్లాలో రైల్వే ప్రాజెక్టులపై బిజెపి చేయడం ధర్నాలు హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలను మోడి ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీతో పాటు బయ్యారంలో నిర్లక్ష్యం వహించారని అన్నారు. ఏనాడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పట్టణి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి న్యాయంగా రావలసిన నిధులను కూడా విడుదల చేయలేదని అన్నారు. బిజెపి నాయకులకు దమ్ముంటే తాము అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కోచ్ ఫ్యాక్టరీతో పాటు రైల్వే పరిశ్రమలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. విభజన హామీలను అమలు చేయడంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు అధిక నిధులను తీసుకు వచ్చి బిజెపి నాయకులు చిత్తశుద్ది నిరూపించుకోవాలని సూచించారు. కోచ్ ఫ్యాక్టరీ, ఇతర రైల్వే పరిశ్రమల సాధనకు సిపిఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, దుప్పటి సాంబయ్య, జిల్లా నాయకులు కొట్టెపాక రవి, రాసమల్ల దీన, మాలోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ట్స్ కళాశాలలో గవర్నింగ్ బాడీ సమావేశం

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :*



కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎనిమిదవ గవర్నింగ్ బాడీ సమావేశం శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో గవర్నింగ్ బాడీ చైర్మన్ కేయూ మాజీ ఉపకులపతి ఆచార్య ఎన్.లింగమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2022-23 విద్యాసంవత్సరానికి గాను చేపట్టిన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా 2022-23 విద్యాసంవత్సరానికి అకాడమిక్ క్యాలెండర్‌ను ఆమోదించారు. అదేవిధంగా 2021-22 ఆర్థికసంవత్సరం ఆదాయం, ఖర్చులు, పరీక్షల ఫలితాల విడుదలపై కొత్తగా మారిన సిలబస్ ప్రకారంగా పుస్తకాల కొనుగోలు డిగ్రీ స్థాయిలో పీజీస్థాయిలో వివిధ జర్నల్స్, పరీక్షల విభాగానికి సంబంధించిన పుసనతకాలు, ఇతరత్ర మెటీరియల్ కొనుగోలు, లైబ్రరీకి సంబంధించిన విషయాలపై అదేవిధంగా బోధన విధానంలో కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ ప్రాజెక్టర్స్ బోధన విధానానికి సంబంధించిన ప్రాజెక్టర్లకొనుగోలు, కళాశాలలోని అన్నివిభాగాలకు 25కంప్యూటర్ల కొనుగోలు,అ దేవిధంగా ఆల్ ఇన్‌వన్ ప్రింటర్స్ లైబ్రరీలో ప్రింటర్లను ఏర్పాటు చేయడానికి సంబంధించిన విషయంపై చర్చించడం జరిగింది. అలాగే కళాశాల బిల్డింగ్ పరిస్థితిపై అధ్యయనం చేయడానికి ఎన్ఐటీ నుంచి పలువురు ఎక్స్పర్ట్స్ చే పరీక్ష చేసి రిపేరు చేయడానికి అధ్యక్షుల వారి అనుమతితో పలు అంశాలపై ఈ గవర్నింగ్ బాడీలో చర్చించి ఆమోదింపచేశారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ గవర్నింగ్ బాడీ సెక్రటరీ ఆచార్య బన్న ఐలయ్య, పాలకమండలి సభ్యురాలు ఆచార్య టి.సుమతి ఉమామహేశ్వరి, కేయూ సామాజిక శాస్త్రాల డీన్ ఆచార్య టి.శ్రీనివాస్, చార్టెడ్ అకౌంట్ త్రిపురనేని గోపిచంద్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు, సహాయక రిజిస్టర్ కిష్టయ్య, డాక్టర్ రాజు, గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో న్యూయియర్ వేడుకలను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ ఆధ్వర్యంలో న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం టిపిసిసి రాష్ట్ర కమిటీలో ఎన్నికైన గీసుగొండ ఎంపిపి సౌజన్య, కూచన రవళికి, భారతిలకు హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెష్ అధ్యక్షురాలు బంక సరళ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బంక సరళ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏ లేదు కాబట్టి మహిళలందరు కలిసి ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి నాయిని రాజేందర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు. అలాగే గడిచిన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, మీ జీవితంలో ఈ కొత్త సంవత్సరం సరికొత్తగా ఉండాలని మీ ప్రయాణం ఆనందంగా సాగాలని సరికొత్త గమ్యాలను చేరుకొని లక్ష్య సాధనకు పోరాటాన్ని ప్రారంభించాలని కోరుకుంటూ అడ్వాన్స్‌డు హ్యాప న్యూయియర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగపూరి లలిత, తాళ్లపెల్లి మేరి, గాండ్ల స్రవంతి, స్వరూప, డోర్తి, మండల సంధ్య, భాగ్యలక్ష్మి, మౌనిక, అనిత, రాజ్యలక్ష్మి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ స్కూల్లో గ్రీన్ డే సంబరాలు

*హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 31*

హసన్‌పర్తి మండల కేంద్రంలోని సెయింట్ మేరిస్ హైస్కూల్లో శనివారం గ్రీన్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన ప్రకృతి సంబంధింత నృత్యాలను విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి అభినందించారు. గ్రీన్ కలర్‌లో ఉండే వివిధ రకాల ఫలాలను కూరగాయల చిత్ర పటాలతో చిన్న పిల్లలు ప్రదర్శించి వాటిలో లభించే పోషక విలువలను, అవి మన శరీర అభివృద్ధిలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఎలా ఉపయోగ పడతాయో వివరించారు. కొంత మంది విద్యార్థులు చెట్లను నరకడం ద్వారా పర్యావరణంలో సంభవించాయి అనర్దాలను నాటిక ద్వారా ప్రదర్శించారు ప్రకృతి సమతుల్యతను. జీవరాసుల మనుగడను కొనసాగించడంలో పచ్చని చెట్లు ప్రముఖమైన పాత్రను పోషిస్తాయని విద్యార్థులు వివిధ రకాల పాటల ద్వారా వివరించారు. అనంతరం విద్యార్దులను ఉద్దేశించి పాఠశాల ప్రదానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచలో ప్రది జీవరాశికి పచ్చని చెట్టు అందించే ప్రాణవాయువు నుంచి మొదలుకొని అన్ని రకాల ఉపయోగాలను వివరించారు. ప్రతి విద్యార్థి తన చుట్టు ప్రక్కలో పరిశుభ్రతను పరిరక్షిస్తూ పచ్చని చెట్టను పెంచుటకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ వెలిగేటి కల్పనా రెడ్డి, బద్రి నారాయణరెడ్డి, ఎలుక రాజు సదానందం, గడ్డం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు సంధ్యారాణి, అనురాధ, మమత, రజిని, కీర్తన లతో పాటు పాఠశాల ఉపాధ్యయులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశాం

*ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 31:*



మండల కేంద్రంలో సిపిఐ మండల కాన్సిల్ సమావేశానికి కామ్రేడ్ మర్రి విజయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి హజరై మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని వారు డబుల్ బెడ్‌రూమ్ కావాలనుకున్నవాళ్లు సూరారంలో భూ పోరాటం నడుస్తున్నది ఇప్పటికెనా దాన్లో పేరు నమోదు చేసుకొగలరని భూమి లేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇస్తారని ఉద్యోగాలు లేని వారికి ఉద్యోగాలు ఇస్తామని అనేక వాగ్దానాలు చేసి ఇప్పుడు 8 సంవత్సరాల నుండి కాలయాపన చేస్తుంది అందుకే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లాలో 11కేంద్రాల్లో భూ పోరాటం నడుస్తుందని ఇళ్ల స్థలాలకు భూమిలేని ప్రజలను భూమి ఇస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరీ రాములు కర్రే లక్ష్మణ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్ కామెరా వెంకటరమణ మండల నాయకులు నిమ్మల మనోహర్ తండ మొండయ్య ఆరేపల్లి చంద్రమౌళి యాళ్ల భాస్కర్ రెడ్డి మోహన్ రెడ్డి చిర్రా తిరుపతి కంచర్ల సదానందం మర్రిపల్లి తిరుమల గడ్డం లలిత గడ్డం రాజనర్స్ పోచయ్య నార్ల గిరి ఆనందం సూర మొగిళి అంబాల పట్నం స్వామి మండల పార్టీ నాయకత్వం అందరూ పాల్గొన్నారు.

## జనగామ జేఏసీ ఆధ్వర్యంలో బైరి నరేష్ దిష్టిబొమ్మ దగ్ధం

*జనగామ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :*

జనగామ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ నాడు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం రావులపల్లి గ్రామంలో బీఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బైరి నరేష్ అనే వ్యక్తి నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు అని చెప్పుకుంటూ హిందూ సమాజంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మా దైవమైన హరిహర పుత్రుడు శ్రీఅయ్యప్పస్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసి హిందూ దేవతల చరిత్రపై అసభ్యంగా మాట్లాడుతూ మా అయ్యప్పస్వామి పుట్టుకపై చెప్పుకోలేని విధంగా మాట్లాడుతూ హిందూవుల మనోభావాలను దెబ్బతీస్తూ మాట్లాడిన అతడిపై చర్యలు తీసుకోకపోవడం, పీడీయాక్టు నమోదు చేయకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. అయ్యప్ప దీక్షలో కుల, మత, వర్ణ, వర్గ బేదాభిప్రాయాలు లేకుండా అందరం ఒకేరకమైన వస్త్రాలు ఒకేరకమైన భావజాలంతో పరస్పర గౌరవంతో కొనసాగుతున్న ఇట్టి అయ్యప్పదీక్ష నిజమైన అంబేద్కర్ గారి వారసులం. ఇప్పుడు అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ అంబేద్కర్ గారి దొంగదీక్షలు చేస్తూ అంబేద్కర్ ఆశించినటువంటి ఆశయాలకు వ్యతిరేకంగా చలామణి అవుతున్న కొంతమంది నాస్తికుల వలన అంబేద్కర్ గారి భావజాలాన్ని భ్రష్టు పట్టిస్తున్న వైనం కొనసాగుతుందన్నారు. అందుకు గాను మహానుభావుడైన అంబేద్కర్ పేరుతో సమాజంలో చేస్తున్నటువంటి వికృత చేష్టలకు, వికృత కార్యక్రమాలకు స్వస్తిపలికేటటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ అధ్యక్షులు పిట్టల సురేష్, మంగళంపల్లి రాజు, గన్నుకార్తిక్, తుంగ కౌశిక్, అసర్ల సుభాష్, వెంపటి అజయ్, అనిల్‌చౌహాన్, దినేష్, విద్యార్థి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.




# మహిళా సంఘాల ఆధ్వర్యంలో మిర్చి కొనుగోలు కేంద్రాలు

నర్సంపేట డిసెంబర్ 31, ప్రభాతవార్త

మహిళా సంఘాల ఆధ్వర్యంలో మిర్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. తేజా రకము మిర్చిని కల్లాల వద్ద కొనుగోలు చేయనున్న మహిళా సంఘాలు. నియోజకవర్గ రైతులు నమ్మకమైన గ్రేడింగ్‌కు మారుపేరుగా నిలవాలి. మిర్చి కల్లాల వద్దే ధరలు కాంటాలైన వారంలోపు చెల్లింపులు అని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రతిష్టాత్మకంగా తేజ మిర్చి కొనుగోలును ఈ సంవత్సరం ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తుందన్నారు. నియోజకవర్గ అన్ని మండలాలలో కొనుగోళ్ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రైతులకు మార్కెట్‌కి తరలించే అదనపు శ్రమను ఖర్చులను తగ్గించడమే ప్రభుత్వ ఉద్దేశం. రైతు ముంగిటనే మార్కెట్ ధర చెల్లింపు, ఈ సంవత్సరం తేజా రకము మాత్రమే కొనుగోలు చేస్తున్నామన్నారు. దీనికి గాను నియోజకవర్గ పరిధిలో ఉన్న చెన్నరావుపేట, దుగ్గొండి, నెక్కొండ, మండలాలలోని తేజా మిర్చి సాగుచేస్తున్న రైతులకు నేరుగా వారి కల్లాల వద్దనే క్వాలిటీ



పారామీటర్స్ ప్రకారం గ్రేడింగ్ ఆధారంగా కొనుగోలు. వరంగల్ గ్రెన్ మార్కెట్లోని 5 రోజుల ముందు ధరను ప్రమాణికంగా తీసుకుని సరాసరి ధరను లెక్కించి ధర నిర్ణయించడం జరుగుతుంది. దీని ద్వారా రైతుకు రవాణా ఖర్చులు ఇతరత్రా కమిషన్ ఖర్చులు మిగలడమే కాకుండా అదనపు శ్రమ భారం కూడా తగ్గుతుందని తెలియజేశారు. ఆయా మండలాలలో జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది తేజ మిర్చిని పండించిన రైతుల యొక్క వివరాల సేకరణ చేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు సెంటర్ల మాదిరిగానే ఈ కొనుగోలు నిర్వహణ పూర్తి ప్రభుత్వ అజమాయిషీతో నిర్వహించడం జరుగుతుంది. కాంటాలు అయినా వారం రోజుల్లో రైతు ఖాతా అకౌంట్‌కు అమౌంట్ జమ అవుతుందని, దీనికి గానూ ప్రాజెక్టు సిబ్బంది పూర్తి ఏర్పాటు చేసుకుంటారని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం రైతుకు మేలు చేసే రకరకాల కార్యక్రమాలు చేపట్టడంలో గ్రామీణ పేదరిక నిర్మూలన ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా చేసే ప్రతి కార్యక్రమం చాలా విజయవంతంగా దేశానికి ఒక ఆదర్శంగా నిలవడం అనేది గర్వించదగ్గ విషయం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం ప్రకారం సర్ప్ ఆధ్వర్యంలో పంటను అమ్ముకునేప్పుడు ప్రయాస పడకూడదని, పంటలను ముడి సరుకు రూపంలో మార్కెట్‌కు తరలించడానికంటే ప్రాసెసింగ్ చేసి నేరుగా వినియోగదారులకు అందించినప్పుడే అదనపు ఆదాయాలు రైతుకు లభించేలా గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సంబధించి నెలకొల్పుకునే వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు ముక్కెర ఈశ్వర్, మహేందర్, సుధాకర్, శ్రీనివాస్, రాజు, సునీత తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల స్ఫూర్తితో విద్యా, ఉపాధికై ఉద్యమిద్దాం

నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త



ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట కేంద్రంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సాయంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు గల జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం భద్రకాళి ప్రిన్సిపాల్ మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని 53వ ఆవిర్భావం సందర్భంగా కేకు కట్ చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భద్రకాళి ప్రిన్సిపాల్ మనోహర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి విద్యార్థులకు నిరంతరం అండదండలుగా ఉంటూ వారి సమస్యలపై ఎల్లకాలం పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు. శాస్త్రమైన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 27 నుండి 31వ తేదిలో కేరళ రాష్ట్రం త్రివేండం అనే ప్రాంతంలో అధ్యాయనం పోరాటం అనే నినాదంతో స్వతంత్ర్య, ప్రజాస్వామ్య, సోషలిజం అనే లక్ష్యాలతో 11 మంది సభ్యులతో ఏర్పడి 53 ఏజల్ల విద్యార్థి ఉద్యమంలో ప్రస్తుతం దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు కమ్మరి వమేష్, ఉపాధ్యక్షులు కృష్ణ, సాయి, శ్రీనివాస్, కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో బోరు పనులు ప్రారంభం

చెన్నారావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శనివారం బోరు పనులు ప్రారంభమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో మంజూరి అయిన బోరు పంపును స్థానిక స్మశాన వాటిక వద్ద కోనాపురం ఎంపిటిసి గుండాల మహేందర్ పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనుల కోసం సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో పనులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎంఎ గఫర్, తూటి రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, కరెడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## లెంకాలపల్లిలో అలుముకున్న విషాదఛాయలు

నల్లబెల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన ఎద్దు రవీందర్ 41 అనే వ్యక్తి హన్మకొండ మండలం ఆరెపల్లి గ్రామంలో బ్రతుకు దెరువుకొసం వెళ్లి ప్రమాధవశాత్తు శనివారం విద్యుద్ఘాతంతో మృతిచెందాడు. ఆ వ్యక్తి మృతిపట్ల లెంకాలపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతిచెందిన విషయం తెలియగానే గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కులేని స్థితిలోకి వెళ్లిందని మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## చదువుతో సమాజంలో మంచి పేరు వస్తుంది

### ఐక్యంగా ఉంటే ఏ పనినైనా సాదించవచ్చు

దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



సమాజంలో ఐక్యమత్యంగ ఉంటే ఏ పనినైనా సాధించుకోవచ్చని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని తొగర్రాయి, గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా సమాజం జరిగింది. అనంతరం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితులు ఐక్యమత్యంగా ఉండి ఆర్థికాభివృద్ధి చెదాలన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిక్షఖరాలను అధిరోహించే విధంగా నిరంతరం పాటుపడాలన్నారు. స్థానిక సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, ఎస్సీ, ఎస్టీ వరంగల్ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు, చిన్నస్వామి, ఎంఆర్వో సంపత్‌కుమార్, ఎస్ఐ నవీన్‌కుమార్, ఏవో దయాకర్, ఆర్ఐ ఆనందకుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, ఏపిఎం రాజ్‌కుమార్, ఏపివో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, మొగిళి, ఏఈవో మౌనిక, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచాల సతీష్ ఎన్నిక

దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



మండల ంలోని మహ్మదా పురం గ్రామానికి చెందిన పెంచాల సతీష్ బిజెవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్య దర్శి గా ఎన్నుకున్నారన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ పెంచాల సతీష్‌ను బిజెవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు బిజెవైఎం జిల్లా అధ్యక్షులు గోదాసి చిన్న ఉత్తర్వులు జారి చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచాల సతీష్‌ను, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండో సారి ఎన్నుకున్నారన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నెక్కొండ మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ఈ నెల 19న జరిగిన కార్యక్రమంలో అయ్యప్ప స్వామిపై బైరి నరేష్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని నర్సంపేట బిజెపి పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ డిమాండ్ చేశారు. హిందూ దేవుళ్ళపై శ్రీరామునిపై అయ్యప్ప స్వామిపై హిందూ సమాజాన్ని కించపరిచే విదంగా మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలు చేసిన భారత నాస్తిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్ వెంటనే అరెస్టు చేసి పీసీ యాక్ట్ కేసు పెట్టాలని కోరడం జరిగింది. ఇలాంటివి పునరాగం అయితే సహించేది ఊరుకునేది లేదు అని అనడం జరిగింది. నర్సంపేట పోలీస్ స్టేషన్లో సీఐ పులి రమేష్‌ను కలిసి మాట్లాడడం జరిగింది. ఇట్టి



కార్యక్రమానికి జనరల్ సెక్రెటరీ కొంపల్లి రాజు, రామాంజనేయ, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణగౌడ్, కునమల్ల పృథ్వీరాజ్, పట్టణ బిజెవైఎం అధ్యక్షులు గూడూరు సందీప్, జనరల్ సెక్రెటరీ సామల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, అయ్యప్ప స్వామి భక్తులు మరియు బిజెపి కుటుంబ సభ్యులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

ఖానాపురంలో

హరిహరసుదన్ అయ్యనయ్యప్పస్ అయ్యప్పస్వామిపై అనుచిత వాఖ్యలు చేసిన నాస్తిక సంఘం నాయకులైనటువంటి బైరి నరేష్, రేంజర్ల రాకేష్‌లకు తగిన గుణపాఠం చెప్పాలని పఅగాయికున కేసులు విధించాలని అదేవిధంగా హిందు ధర్మాన్ని, దేవుళ్లపై అనుచిత వాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బుదరావుపేట వెంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు వేణుగోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో ఖానాపూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తమండలి సభ్యులు, హిందు బంధువులు, పాల్గొన్నారు.

# రానున్నది బహుజనుల రాజ్యమే

**బిసిల కుల గుణన చేపట్టాలి**

**బిసిలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**ములుగులో గిరిజన యూనివర్శిటీ ప్రారంభించాలి**

**తెలంగాణ రాష్ట్ర జాక్ చైర్మన్ కోళ్ల జనార్ధన్ గౌడ్**

**బిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్**

*ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

బీసీలు, దళిత బహుజనులు ఐక్యతతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర జాక్ చైర్మన్ కోళ్ల జనార్దన్ గౌడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద బహుజన్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు 52 శాతం పెంచాలని, బీసీ ల కుల గణన చేయాలని, జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్శిటీ ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జాక్ చైర్మన్ కోళ్ల జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ బీసీల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పి మాత్రమే అన్నారు. మండల కమీషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు కావాలని కొట్లాడి బీసీలకు రిజర్వేషన్లు సాధించిన మాన్యవార్ కాన్షిరామ్ నేడు మళ్లీ అదే పార్టీ నేడు బీసీల గురించి మాట్లాడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను అణచివేస్తున్నారని, ఇకనైన మెల్కొని బిఎస్పి ద్వారా రాజ్యాధికారాన్ని సాధించుకుందామని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పొదెం క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పార్లమెంట్ లో జరిగిన యూనివర్శిటీ గురించి గళమెత్తిన బిఎస్పి రాజ్యసభ సభ్యుడు రాంజీ గౌతమ్ కు ఆదివాసీ గిరిజన సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ ములుగు జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్ మద్దతు తెలిపారు. బిఎస్పి జిల్లా ఇంచార్జ్ శనిగరపు నరేష్ మాట్లాడుతూ 1931 లో చేపట్టిన కుల గణన ప్రకారమే నేడు రాజ్యాంగం వల్ల హక్కులు వస్తున్నాయని, బీసీల జనగణన చేయకుండా, బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించ కుండా, బిజెపి, కాంగ్రేస్ లు గత 75 సంవత్సరాల నుండి ఎని్నకల బీసీ జన గణన చేస్తామని, బీసీల రిజర్వేషన్లు కలి్పంచాలని అబద్దాలు చెప్పి అధికారం వచ్చాక తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు. నాడు అంబేద్కర్ పోరాటం వలన కాళేల్కర్ కమీషన్ ఏర్పడిందని నాడు కాన్షీరాం 46 రోజుల పార్లమెంట్ బయట పోరాటం వలన మండల్ కమీషన్ను జనతా ప్రభుత్వం బిల్లు అమలు చేసారని తెలిపారు. కాగా నాయకులు భూక్య దేవ్‌సింగ్ , బండి నర్సయ్య, సారంగపాణి, సరోజన, పోరిక రాహుల్ లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్, జిల్లా కోశాధికారి మహేష్, సురేష్; జిల్లా సభ్యులు కలువల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**ధాన్యం నాణ్యతాయుతంగా ఉండాలి**

**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**రైస్ మిల్లులో ఎలాంటి అవకతవకలు జరుగరాదు**

**ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

*ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ వై.వి గణేష్ తో కలిసి సంబంధిత అధికారులతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు జనవరి 20 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు 60 వేల మెట్రిక్ టను్నల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఇంకా రావాల్సిన వరి ధాన్యం సుమారుగా జిల్లాలో 30 వేల నుండి 40 వేల మెట్రిక్ టన్నులు రావచ్చునని ఆయన తెలిపారు. పిపిసి సెంటర్లలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మిల్లర్లు ఓపిఎంఎస్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రైతుల వివరాలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లయితే త్వరగా డబ్బులు వారి ఖాతాలో పడతాయని పేర్కొన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకొని చెత్త, తాలు లేకుండా శుభ్రమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని కలెక్టర్ వివరించారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు నిర్లక్ష్యం వహించిన, రైతులకు ఇబ్బందులు కలిగించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల భవిష్యత్తు లో సెంటర్ రద్దు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పై అపోహలు కలుగకుండా రైతులకు భరోసా కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా నాణ్యత ప్రమాణాలను ధృవీకరించిన తరువాతనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, రైస్ మిల్లులో ఎలాంటి అవకతవకలు జరుగకుండా సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సెల్ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఓ నాగ పద్మజ, డిసిఎస్ఓ అరవింద్ రెడ్డి, డిఎం రాములు, డిసిఓ సర్దార్ సింగ్, జిసిసి మేనేజర్ ప్రతాప రెడ్డి, పీఏసీఎస్ సీఈవోలు, ఐకెపి, ఎపిఎంలు, జిసిసి ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.





## బిల్ట్‌లో పదవీ విరమణ పొందిన కార్మికులు

**కార్మికులను సన్మానించిన మజ్దూర్ సంఘ్**

*మంగపేట డిశంబర్31, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ కర్మాగారంలో పర్మినెంట్ కార్మికులుగా పని చేస్తూ శనివారం పదవీ విరమణ పొందిన కార్మికులకు బిల్ట్ లోపల గేట్ వద్ద , టైం ఆఫీస్ ఆవరణలో బిఎంఎస్ నాయకుడు రామిడి సురేష్ ఆధ్వర్యంలో శనివారం బీఎంఎస్ యూనియన్ జనరల్ సెక్రేటరీ పాకనాటి వెంకట్‌రెడ్డితో పాటు మరో 6గురు కార్మికులను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.

ఈసందర్భంగా రామిడి సురేష్ మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా మాతో కలిసి పని చేసి మాకు మార్గదర్శంగా ఉన్న తోటి కార్మికులు పదవీ విరమణ పొందడం చాలా బాధకరమన్నారు. బిల్ట్ కర్మాగారం మూత పడటం, నడవక పోవడం బాధకర విషయమైనప్పటికీ పదవీ విరమణ పొందిన కార్మికులు ఆయురారోగ్యాలతో జీవితం సాగించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రిటైర్‌మెంట్ కార్మికులకు భారతీయ మద్ధూర్ సంఘ్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. బీఎంఎస్ సీనియర్ నాయకుడు పాకనాటి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ 38సంవత్సరాలుగా బిల్ట్ కర్మాగారంలో అనుబంధం ఉందని క్యాజువల్ లేబర్‌గా ప్రారంభమైన నాజీవితం ఈరోజు పదవీ విరమణ జరిగిందని బీఎంఎస్ సభ్యునిగా ప్రారంభమైన నాజీవితం ఎన్నో పదవులు అ నుభవించానని బీఎంఎస్ కుటుంబ సభ్యులతో పాటు కార్మికులందరూ తనకు సహకరించారని పదవీ విరమణ పొందినప్పటికీ కార్మికుల పక్షాన ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బోనగిరి యాదగిరి, ఎన్.సిద్ధిరెడ్డి, కె.బుచ్చిరెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి. పీ.నర్సయ్య, జీ.ఆనందం , మీనుగు రాములు, సుదర్శన్, చిందం శ్రీనివాస్ , గుర్రం శ్రీనివాస్, పీ.వెంకటేశ్వర్లు, కే.బాస్కర్, రమణ మూర్తి, నందమూరి రాజయ్య, గుండు సుధాకర్, తేజమ్మ పాల్గొన్నారు.








## శ్రీసోమేశ్వర స్వామికి బంగారు కిరీటాన్ని బహుకరించిన భక్తుడు

*పాలకుర్తి, డిసెంబరు31 ప్రభాతవార్త :*

పాలకుర్తిలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి



దేవాలయంలో స్వామివారికి రూ.6.50లక్షల విలువైన పదితులాల బంగారు కిరీటాన్ని శనివారం సూర్యాపేట వాస్తవ్యులు కీసర వెంకటేశ్వర్‌రెడ్డి-విజయశ్రీ దంపతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నందూరి రజనీకుమారి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరామర్శించిన సాకటి దశరథ్

*నేరడిగొండ, ప్రభాతవార్త:*

మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, తండ్రి రిటైర్డ్ టీచర్ గడ్డం భూమారెడ్డి ఇటీవలి కాలంలో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకొని వారికి భరోసా కల్పించారు. వారితో పాటు గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంకర్, మండల ప్రధాన కార్యదర్శులు సబ్లే సంతోష్, సోలంకి ప్రశాంత్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కపెల్లి రాములు, పట్టణ అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు ధర్మపురి రాగవులు, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బాక్రే శేఖర్, పట్టేపు మహేందర్, మోహన్‌రెడ్డి, అశోక్, సిర రమణ పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

తల్లింద్రులు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ సింగ్ తిలావత్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి విద్యార్థులకు పోషకాహారం, పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహారం లోపంతో రక్త హీనత కలిగి అనర్థాలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ఆరోగ్యవంతమైన ఆహారం, విజ్ఞానం అనే అంశంపై పిల్లల తయారు చేసిన పోషకాహార ప్రదర్శన జరిపి వివరించారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులను శనివారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పోలీసు నియామకాల అవకతవకలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేనారెడ్డి ప్రగతి భవన్ ముట్టడిపై ఇచ్చిన పిలుపు మేరకు పోలీసులు ముందస్తు అరెస్ట్‌లు నిర్వహించారు. ఈమేరకు కాంగ్రెస్ నాయకులు సోమాసే వెంకట్‌రావు, గాయక్‌వాడ్ భగవాన్, సోన్ కాంబ్లే, జితేందర్, గైక్వాడ్ అజయ్‌లను ముందస్తు అరెస్ట్ చేసినట్లు వారు తెలిపారు.

# వైద్య సేవలో రాణించిన జ్యోతి

**- ప్రభుత్వ కొలువులో స్థానం**

**- మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని అందుకున్న జ్యోతి**

**నల్లబెల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ఒపేద ఇంటిలో పుట్టిన ఆణిముత్యం చిన్ననాటి నుండి చదువుపై పట్టుదలతో శ్రద్ధ పెంచుకొని సమాజంలో సుస్థిర స్థానం సంపాదించి సమాజ సేవలకు అంకితం కావాలని సంకల్పంతో కష్టపడి ఇష్టంతో చదువుకొని వైద్య వృత్తిని చేతబూని ప్రభుత్వ కొలువులో స్థానం సంపాదించిన నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన వైద్యురాలి కథనం.. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ఉప్పునూతుల రవీందర్, లక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె జ్యోతి చిన్ననాటి నుండి చదువుపై ప్రత్యేక పట్టు సాధించి పేదరికం అనే బాధ చదువుకు అడ్డు రాదని నిరూపించడంతో పాటు సమాజంలోని సుస్థిర స్థానం కల్పించుకోవాలనే సంకల్పంతో 2014కు ముందు ఎంసెట్‌లో ర్యాంకు సాధించి 2014వ సంవత్సరంలో ఎంబిబిఎస్ పూర్తి చేసింది. ఇదే నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల ఏర్పాటులో కొన్నాళ్ళ వైద్య సేవలు అందించింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వైద్య శాఖలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆధ్వర్యంలో నియమకాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నియామకాలలో వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని ప్రభుత్వ





ప్రాథమిక పాఠశాలలో మొటి పోస్టింగ్‌గా జ్యోతి వైద్యాధికారిగా మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా శనివారం నియామకపు పత్రం అందుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తల్లిదండ్రులు పేదరికంలోని అనేక కష్ట నష్టాలకు ఒర్చి తనకు చదువు విషయంలో సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించి తనను ఈ స్థాయికి తీసుకొచ్చారని తల్లిదండ్రులు ప్రజా సేవలోనే ఉన్నంత ఆనందం ఎందులోను ఉండాని తరుచు తన భుజం తట్టేవారని తల్లిదండ్రుల మాటలకు అనుగుణంగా తాను వైద్య వృత్తిని చేపట్టి ప్రజలకు వైద్య సేవలు అందించడానికి వెనుకడుగు వేయబోనని ఆమె పేర్కొన్నారు. వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తానని ఆమె తెలిపారు. మండల కేంద్రానికి చెందిన చిన్న వయసులోనే వైద్య వృత్తిని చేపట్టి ప్రభుత్వ కొలువులో స్థానం సంపాదించుకున్న జ్యోతిని స్థానికులు అభినందించడంతో పాటు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# యువతకు కండువా కప్పి గులాబి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** 11వ డివిజన్ కాపువాడ నుండి పలువురు యువత డివిజన్ పార్టీ అధ్యక్షులు కందుల సృజన్ కాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సమక్షంలో వడ్డేపల్లి నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ సురేందర్, విజయలక్ష్మి, డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి కండువా కప్పి పార్టీలోకి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావించిన రోజు నుండి పలు వర్గాల నుండి వినూత్నమైన స్పందన వస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా తీర్చిదిద్ది అదేవిధానంతో దేశానికి పయనమైన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు తెలంగాణ సబ్బండ వర్గాలు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ ఇంచార్జి బొల్లికొండ వీరేందర్, సీనియర్ నాయకులు మాలకుమ్మరి పరుశురాములు, డిఇజన్ యూత్ అధ్యక్షులు కట్కూరి నాగరాజు, పొడిశెట్టి వాసు, ఎలీషా, ఫాతిమా, దీప్తి, విద్య, కొంగర విజయ్, భాస్కర్, మౌనిక, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# జంతు శాస్త్ర విభాగంలో మమతకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :** జంతుశాస్త్రం విభాగం పరిశోధకురాలు గట్టి మమతకు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ మమత సర్వే అండ్ ఎకాలజికల్ స్టడీస్ ఆఫ్ టర్మిట్స్(ఐసోపితేరా) ఇన్ కొత్తగూడ ఫారెస్ట్ రీజియన్, మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ తెలంగాణ స్టేట్ అనే పరిశోధన గ్రంథాన్ని ఆచార్య ఈసం నారాయణ పర్యవేక్షణలో పూర్తిచేశారు. కొత్తగూడలోని తిమ్మాపురం గ్రామానికిచెందిన డాక్టర్ గట్టి మమతకు అధ్యాపకులు, విద్యార్థులు పలువురు అభినందనలు తెలిపారు.



# కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు తేవాలి

**- రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు**

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ ప్రజలకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ శుభాకాంఖలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపాలని, అందరు, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. 2023 సంవత్సరంలో ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖలలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని, రాష్ట్ర, దేశస్థాయిలో వాటికి అనేక అవార్డులు, ప్రశంసలు అందుకున్నామన్నారు. ఈ కృషికి భాగమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 2023 మరింత ఉత్సాహంతో భాగా పనిచేసి ప్రజలకు మేలు చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. నేడు తెలంగాణ ఆచరిస్తుంది రేపు దేశం అనుసరిస్తుంది. అన్న పద్ధతిలో సీఎం కేసిఆర్ నాయకతనంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తెలంగాణ మోడల్ భారతదేశం మొత్తం అమలు చేసే లక్ష్యంతో సీఎం కేసిఆర్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటు చేశారని ఈ పార్టీకి 2023 అత్యంత కీలకమైందన్నారు. తెలంగాణలో రైతుకు 24గంటలు కరెంటు ఇచ్చిన ఘనతకు నేటి అర్ధరాత్రితో ఐదేళ్ళ పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతన్నకు ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో కరెంటు



కష్టాలు తీరుతాయని, రైతుబంధు ద్వారా పెట్టుబడి బాధ పోయిందని తెలంగాణలో రైతు రాజు అయ్యాడని వ్యవసాయం పండుగ అయిందని అన్నారు. సీఎం కేసిఆర్ ప్రయత్నంలో తెలంగాణ వాసులంతా భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ప్రజలకు మరోసారి నూతన సంవత్సర, సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రేపటి నుండి ఆపరేషన్ స్మైల్ 9వ విడత ప్రారంభం

**భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** బాలల సమస్యలు లేని ఆదర్శ జిల్లాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాను తీర్చిదిద్దాలని, అందు కోసం అన్ని శాఖల అధికారులు సమష్టి కృషి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ వి శ్రీనివాసులు కోరారు. 2023 జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ 9వ విడత ప్రత్యేక కార్యక్రమంను నిర్వహిస్తుండగా ఇందుకు సంబందించిన పోస్టర్‌ను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు, మహిళ, శిశు సంక్షేమ శాఖ తరపున జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక, విద్యాశాఖ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఒక ఎస్ఐ, నలుగురు పీసీలు, డిసిపియు సిబ్బంది, సహాయ కార్మిక శాఖ అధికారి, రెవిన్యూ ఆర్ఐ, చైల్డ్‌లైన్ సిబ్బందితో కలిపి డివిజన్ స్థాయిలో రెండు బృందాలను ఏర్పాటు చేయటం జరిగిందని వెల్లడించారు. ఈ బృందాలు తప్పిపోయిన, పారిపోయిన బాలబాలికలను బాల కార్మికులను, బిక్షాటన చేసే పిల్లలను, అక్రమ రవాణా గురైన పిల్లలను గుర్తించి బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరచి నిరాశ్రయులైన పిల్లలను స్వచ్ఛంద సంస్థలు లేదా ప్రభుత్వ బాల సదనాల్లో ఆశ్రయం కల్పిస్తుందని, తద్వారా వారికి బంగారు భవిష్యత్ అందించవచ్చని అన్నారు. గత ఏడాది 52 మంది బాలబాలికలను కాపాడినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు కే దామోదర్, సహాయ కార్మిక అధికారి వినోద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి హరికృష్ణ, సఖీ కో ఆర్డినేటర్ గాయత్రి, ఎస్ఐ ఉర్మిళ, బాలల పరిరక్షణ అధికారులు రాజకొమురయ్య, వెంకటస్వామి, లీగల్ ఆఫీసర్ మోహినొద్దీన్, అవుట్ రీచ్ వర్కర్ సోషల్ కుమార్ పాల్గొన్నారు.




# పార్కులో వాకర్స్‌కు అనుగుణంగా అన్ని రకాల సౌకర్యాలు

**- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** పార్కులను వాకర్స్‌కు అనుగుణంగా అన్ని రకాల సౌకర్యాలతో అతిసుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం సుబేదారి తార గార్డెన్‌లో జరిగిన జిల్లా స్థాయి ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ కాన్ఫరెన్స్, అవార్డు, అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పార్కుల వాకర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో వాక్అండ్ టాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా సందర్శిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం నృత్య ప్రదర్శన ద్వారా అలరించిన చిన్నారులను ఈ సందర్భంగా అభినందించారు. కొత్త సంవత్సరం సందర్భంగా పార్కులలో ప్లాస్టిక్ నిషేధంపై అసోసియేషన్ ద్వారా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 గవర్నర్ కొండ్ర నర్సింహారావు, ఒరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుకూరి శ్రీధర్‌రావు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ జంగా గోపాల్‌రెడ్డి, కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, రీజనల్ కోఆర్డినేటర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం నిరుపయోగం..

**- మద్దులపల్లి ప్రకృతి వనం అస్తవ్యస్తం**

**- బిఎస్‌పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్ డిమాండ్**

**కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మండలంలోని మద్దులపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనం నిరుపయోగంగా మారిపోయింది. ప్రజల ఆరోగ్యాన్ని పెంచేందుకు, ప్రజలకు సహజ సిద్ధమైన వాతావరణాన్ని అందించేందుకు గాను పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే మద్దులపల్లిలో మాత్రం నిరుపయోగంగా మారిపోయింది. ప్రకృతి వనంలోకి వెళ్లాలంటే కనీసం



దారి కూడా సరిగా లేకుండా పోయింది. ప్రకృతి వనం గేటు ముందర కాలువలు కందకాలుగా ఉన్నాయి. సంబంధిత అధికారులు కొన్ని నెలలుగా నిరుపయోగంగా ఉన్న పట్టించు లేదు. లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఇలా నిరుపయోగంగా మార్చడంతో ప్రజలు జుగుప్స వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల ప్రత్యేక చొరవ తీసుకొని నిరుపయోగంగా ఉన్న ప్రకృతి వనాన్ని అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. లేని యెడల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చేపట్టడం జరుగుతుందని బిఎస్‌పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్ తెలిపారు.

# గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చల్లా

**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలంలోని గ్రామాల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించి పులిగిల్ల, నార్లాపూర్, చర్లపల్లి, ముస్త్యాలపల్లి,చౌటుపర్తి గ్రామాలలో కోటి రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్తాపన చేశారు.ఆయా గ్రామ సర్పంచ్‌లు పాలకుర్తి సదానందం,శనిగరపు నీలా,చాడా తిరుపతి రెడ్డి,బొట్ల సంధ్య,గూడెం క్రిష్ణమూర్తి గ్రామ ఎంపిటిసీలు,పాలకవర్గం గ్రామ నాయకులు పాల్గొన్నారు. అనంతరం చౌటుపర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ గూడెం క్రిష్ణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమాశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ..ఒక్కో గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.చౌటుపర్తి గ్రామ మహిళల కోరిక మేరకు గ్రామానికి మహిళా కమ్యూనిటి భవనం మంజూరు.అదేవిదంగా గ్రామంలో 30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి కెటాయిస్తున్నట్లు తెలిపారు.నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో కూడా మహిళా కమ్యూనిటి భవనాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.అర్హులందరికి డబుల్ బెడ్‌రూమ్‌లు అందించడం జరుగుతుందని ఈ గ్రామానికి 20 కెటాయిస్తున్నట్టు తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పార్టీలకతీతంగా పారదర్శకంగా అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌ది అని అన్నారు.గ్రామాల అభివృద్ధికి ఎన్ని నిదులైనా కెటాయించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.గ్రామ సర్పంచ్‌లు కూడా సద్వినియోగం చేసుకొని మరింత కృషి చేయాలన్నారు.రాష్ట్రానికి నిదులు ఇవ్వకుండా కేంద్రంలో ఉన్న బీజేపి అడ్డుకుటుందని బీజేపి నాయకులు గ్రామాలకు వస్తే ప్రజలకు ఏమి చేశారో నిలదీయాలన్నారు.జన్‌ధన్ ఖాతా ద్వారా పేదల బ్యాంకు ఖాతాల్లో 15 లక్షలు జమచేస్తామన్న బీజేపి నాయకులను గ్రామాలలో తిరగనీయద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర ్య, జెడ్పీటిసి కొడెపాక సుమలత, వైస్ ఎంపిపి చందా కుమారస్వామి, పరకాల మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, సొసైటీ చైర్మన్ లింగమూర్తి, మండల అధికారులు ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, పంచాయతీరాజ్ డిఈ లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చందు, మండల నాయకులు జైపాల్‌రెడ్డి మరియు మండల, గ్రామాల నాయకులు,గ్రామ మహిళా సంఘాలు పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా నార్లాపూర్ గ్రామంలోని రైతులు వారి బ్యాంక్ రుణాలకు సంబందించి రైతు బందు పైసలు హోల్డ్‌లో పెడుతున్నారని ఎమ్మెల్యేకు తెలపగా వెంటనే బ్యాంక్ మేనేజర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. రైతుల రుణాలకు సంబందించి ఎప్రిల్ బడ్జెట్‌లో మిత్తితో సహ ప్రభుత్వం పే చేస్తుందని రైతులను ఇబ్బందులు పెట్టవద్దని బ్యాంక్ వారికి చెప్పడం జరిగింది.





## త్యాగరాజ కీర్తనల వార్షికోత్సవాలు జమప్రదం చేయండి

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపు



**ప్రభాతవార్త,పోచమ్మమైదాన్:**
వరంగల్ నగరంలోని రాధా క్రిష్ణ గార్డెన్‌లో లో జరగనున్న త్యాగరాజు వార్షికోత్స వాలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ స్టేషన్‌రోడ్డులోని మహేశ్వరి గార్డెన్‌లో జరిగిన ప్రెస్ మీట్‌కి ముఖ ్య అతిదిగా వరంగల్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రొఫెసర్ పాండురంగారావు,భద్రకాళి శేషయ్య,తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ కేంద్రంగా మొదటి సారిగా జనవరి 11,12,13 తేదీలలో త్యాగరాజ సంకీర్తనలు నిర్వహించబోతున్నాము.

రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు, భద్రకాళి అమ్మవారి ప్రధాన పూజారి శేషయ్య లాంటి పెద్దల సహకారంతో విజవంతానికి కృషి చేస్తామని త్యాగరాజ కీర్తనలు మనిషిలో మంచిని ప్రేరేపించి సన్మార్గంలో నడిచే విదంగా దోహదపడుతాయని ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు,మేదావులు,పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్తానిక కార్పోరేటర్ గందె కల్పనా-నవీన్,వివిద డివిజన్‌ల కార్పోరేటర్‌లు బోగి సువర్ణ సురేష్,వస్కుల బాబు, ముఖ ్య నాయకులు గోరంట్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మతాన్ని ద్వేసిస్తే భౌతిక దాడులకు సిద్ధం

### మతం వక్తి గతం ఇతర మతాలను ద్వేసించ కూడదు

### వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే కంటేస్టెడ్ కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 31:**
హిందువుల ఆరాధ్య దైవమైన అయ్యప్ప స్వామిని హిందూ దేవి, దేవతలపై జిగుప్సా కరమైన వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే కంటేస్టెడ్ కుసుమ సతీష్ బాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అయ్యప్ప స్వాములు హిందూ బంధువులు చేపట్టిన దర్నాలో భాగంగా శనివారం వరంగల్ చౌరస్తాలో బిజెపి శ్రేణుల అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చెపట్టారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ బైరి నరేష్ హిందూవుల మనోభావాలను దెబ్బ తీసేలా మాట్లాడడం హేయమైన చర్య అని అన్నారు. వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తీవ్ర స్థాయిలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొంత మంది కావాలని హిందూ ధర్మం పై కుట్రపూరిత వ్యాఖ్యలు చేసి హిందూవుల మనోభావాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడాన్ని బిజెపి ఖండిస్తువదని ఇకపై ఏఒక్కరు హిందూ ధర్మం పై హిందూ దేవి దేవతల పై తప్పుడు వాక్యలు చేసే వారు ఎవరైనా సరే సహించబోయింది లేదని అన్నారు. హిందూ ధర్మ రక్షణకై హిందూవులంతా ఒక్కతాటిపైకి రావాలని హిందూ ధర్మన్ని రక్షించు కోవాడానికి సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఇప్పటి వరకు బి.ఆర్.ఎస్ ఎమ్మేల్యేలు మంత్రులు స్పందించక పోవడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ షా, ఉపాధ్యాక్షులు కనుకుంట్ల రంజీత్, ప్రచార కార్యదర్శి బైరి శ్యామ్, పుప్పాల శ్రీనివాస్, మాచర్ల దీన్ దయాల్, తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.టి.యు నూతన క్యాలండర్ ఆవిష్కరణ

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 31:**
మండలంలోని దామెర గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా బాల బాలికలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి.ఆర్.టి.యు హన్మకొండ జిల్లా అధ్యక్షుడు రావులు కార్ వెంకటేష్ హజరై మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరూ సు:ఖ సంతోషాలతో ఉండాలని నూతన సంవత్సర క్యాలెండర్‌పు ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివ రెడ్డి విధ్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విధ్యార్థులు జీవితంలో అన్ని రింగాల్లో రానించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉఫాధ్యాయులు విధ్యార్థులు తల్లిదండ్రులు



ఎస్ఎంసి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డుపై అయ్యప్ప స్వాములు ధర్నా



**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31:**
రోడ్డు పై అయ్యప్ప స్వాములు ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. శనివారం రోజున ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద హిందూ మత ఆచారాలపై సాంప్రదాయాలపై అయ్యప్ప స్వాములపై అనుచిత వ్యాఖ్యలు చేసి హిందూవుల మనోభావాలను దెబ్బతీసిన బైరి నరేష్ ను వంటనే అరెస్టు చేయాలని అయ్యప్ప స్వాములు నిరసన తెలిపి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు.

## కళాశాల విద్యార్ధులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

### ఎ.బి.వి.పి వరంగల్ మహనగర కార్యదర్శి ఆరెపల్లి సుజిత్




**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 31:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ మహనగర ఆధ్వర్యంలో వివేకానంద ఎడెడ్ కళాశాల సమస్యల గురించి వరంగల్ డిఐఈఓ ఆఫీసర్‌కి సి.కె.ఎం జోనల్ ఇంచార్జి తాళ్లపెల్లి అరుణ్ అధ్యక్షతన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆరెపల్లి సుజిత్ పాల్గొని మాట్లాడుతూ కళాశాలలో కనీస వసతులు లేక విద్యార్ధులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే విద్యార్ధుల నాయ్య పరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్ధపై గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్ధులను పట్టించు కోక పోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. అధికారులు అధికార ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని ప్రదర్శిస్తే విద్యార్థి సంఘాలను కలుపుకుని రాష్ట్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఫర్ సేవా కన్వీనర్ శివ రుద్ర, ఖేల్ కన్వీనర్ రామస్వామి నయిమ్ నగర్ జోనల్ ఇన్చార్జి మనోజ్, శ్రీనివాస్, సాయిరాం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీజీపీని కలిసిన వరంగల్ పోలీస్ కమీషనర్

**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 31:**
తెలంగాణ రాష్ట్ర నూతన పోలీస్ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అంజనీకుమార్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాధ్ శనివారం హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయములో మర్యాద పూర్వకంగా కలుసుకోని పుష్పిగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణపై వరంగల్ కమిషనరేట్ పోలీసులు తీసుకుంటున్న చర్యలను నూతన డీజీపీ పోలీస్ కడిషనర్నుఅడిగి తెలుసుకున్నారు.



## జనగామ వార్త

# కాంగ్రెస్‌నాయకుల ముందస్తు అరెస్టు

*జనగామ టౌన్, డిసెంబరు31 ప్రభాతవార్త :*

పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుచేసిన తప్పులకు నిరసనగా యూత్‌కాంగ్రెస్‌నాయకులు ఇచ్చిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం నుంచే జనగామ కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు గాదెపాక రాంచందర్, రామగళ్ల విజయ్, బాల్దె ఆంజనేయులు, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్, నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, చింతకింది నరేష్, సొడ మహేష్, మాదూరి రాజు, పులిగిల్ల శివ, బేజాడి హరీష్ తదితరులు ఉన్నారు.

**- పాలకుర్తిలో..:**

రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్‌లో జరుగుతున్న అవకతవకలపై తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి పిలుపు మేరకు ఛలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా యువజన కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కమ్మగాని మహేష్, మండల నాయకులు బైరు భార్గవ్, యువజన కాంగ్రెస్ మండలనాయకులు కమ్మగాని శ్రావణ్‌కుమార్, జీడి నాగరాజు ఉన్నారు.

**-రఘునాథపల్లిలో..:**

పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చేసిన తప్పులకు నిరసనగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్‌నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌కు వెళ్లకుండా శనివారం వేకువజామున నుంచే పోలీసులు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు పేర్నిరవి, గుగులోతు కొమురెల్లి, కావటి భాస్కర్, యూత్‌కాంగ్రెస్ నాయకులు గడెం శరత్, మేకల విశాల్, శాగ నితిన్ ఉన్నారు. కాగా, అరెస్టు అయినవారిలో బీఆర్‌ఎస్‌పార్టీకి చెందిన పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మూడు ధర్మ ఉండడం కొసమెరుపు.

**-దేవరుప్పులలో..:**

ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం నుంచే దేవరుప్పుల కాంగ్రెస్‌పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో మండలపార్టీ అధ్యక్షులు పెద్దికృష్ణమూర్తి, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి యాకస్వామి, కామా రెడ్డి గూడెం, ఎంపీటీసీ ఎండి.జాకీర్, మండల మాజీ అధ్యక్షులు సురేష్‌బాబు, గ్రామపార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య, భూక్య మల్లేశ్, కామారెడ్డిగూడెం గ్రామపార్టీ అధ్యక్షులు పులిపంపుల భాస్కర్, యూత్‌నాయకులు ఉన్నారు.






# జిల్లా వ్యాప్తంగా అయ్యప్పస్వాముల నిరసనలు

## - ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు
## - బైరినరేష్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

కారణజన్ముడు అయినటువంటి అయ్యప్పస్వామి వారి జన్మ రహస్యాన్ని వెక్కిలిచేష్టలతో అసభ్యకరమైన పదజాలాలతో వివరిస్తూ నాస్తికున్ని అని చెప్పుకుంటూ తిరుగుతున్న బైరినరేష్‌ను చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లాకేంద్రంలో శనివారం రైల్వేస్టేషన్‌నుంచి జనగామ చౌరస్తా వరకు భారీ ఎత్తున అయ్యప్పస్వాములు బీజేపీ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై ధర్నాచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా హిందువులను దేవుళ్లను కించపరిచినట్లు మాట్లాడుతున్నవారిపై చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుండడం బాధాకరమన్నారు. బైరి నరేష్ అనేవాడు ఒక బైరిగి, మూర్ఖుడని, నాస్తికుడని అయ్యప్ప జననంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అతనిపై పీడీయాక్టు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్తా, జనగామ అయ్యప్పస్వామి దేవాలయం చైర్మన్ రామిని శ్రీనివాస్, దేవాలయ ప్రధాన అర్చకులు కాసోజు రాజేశ్వరచార్యులు, బిజ్జాల నవీన్‌కుమార్ గుప్తా, పజ్జూరి లక్ష్మీనర్సయ్య, కొత్తపల్లి బాలు, వీఆర్వో రాజయ్య, తడకమల్ల నరసింహారావు, హిందూవాహిని రాజు, మామిడాల రాజు, కారంపూడి సతీష్,రంగ నరసింహారావు, గుజ్జుల రామ్మోహన్, కేమిడి రమేష్, మంతెన ప్రభాకర్, బాల్దె బాలయ్య, పడితేరాజు సమస్త అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వాములు హిందూ వాహిని మిత్రులు పాల్గొన్నారు.

**-అయ్యప్పస్వాముల రాస్తారోకో..:**

**-స్టేషన్‌ఘన్‌పూర్..:** హిందూ సాంప్రదాయాలను, పద్ధతులను హిందూ మతాన్ని, అయ్యప్పస్వామి పుట్టుకను కించపరుస్తూ మాట్లాడిన బైరి నరేష్ అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ స్థానిక చత్రపతి శివాజీ విగ్రహం వద్ద భజరంగ్‌దళ్, విశ్వహిందూపరిషత్, అయ్యప్పసేవాసమితి అఖిలభారతీయ అయ్యప్ప ప్రచార సభ వారి ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప శరణు ఘోషతో హిందూ సోదరులు, హిందూ భక్తులు అందరు అయ్యప్ప భక్తులతో కలిసి అయ్యప్ప స్వాములు ధర్నా, రస్తారోకో కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో సనాతన హిందూధర్మం వెలిసిందని తెలిపారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా హిందువులను దేవుళ్లను కించపరిచినట్లు మాట్లాడుతున్నవారిపై చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుండడం బాధాకరమన్నారు. బైరి నరేష్ అనేవాడు ఒక బైరిగి, మూర్ఖుడని, నాస్తికుడని అయ్యప్ప జననంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అతనిపై పీడీయాక్టు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా సభలో నరేష్ అనుచితంగా మాట్లాడుతుంటే వేదికపై కూర్చొని నవ్వుతున్న వారిపై కూడా చట్టపర చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. రాస్తారోకోతో భారీగా వాహనాలు నిలిచిపో యాయి. సీఐ రాఘవేందర్ పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుక ుని వారితో మాట్లాడి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. కార్యక్ర ్మంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కూరోజు సదానందచారి, ప్రధాన కార్యదర్శి కత్తి శ్రీనివాస్, అందె వేణు, ఇనుగాల గణేష్‌రెడ్డి, గుర్రపు అరవింద్, అయ్యప్ప ప్రచారసభ జిల్లా అధ్యక్షులు వీరయ్య, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెసరు సారయ్య, రడపాక ప్రదీప్, రంజిత్, వేణుగోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:**

హిందూవుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై చట్టరిత్యా చర్యలు తీసుకుని పీడీయాక్టు నమోదు చేయాలని శనివారం మండలకేంద్రంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సేవాసమితి గౌరవ అధ్యక్షుడు దేవగిరి రామన్న మాట్లాడుతూ హిందూవుల మనోభావాలను దెబ్బతీసేలా ఎవరూ ఇలాంటి ప్రయత్నాలు చేసినా వారికి తగిన గుణపాఠం చెప్పాలని, సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. హిందువుల జోలికి వస్తే ఇకపై తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్, సునీల్‌శర్మ, రెపాల అశోక్, కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, సోమేశ్వర చంద్రశేఖర్, రమేష్, సారంగపాణి, కాటబత్తిని రమేష్, అనిలన, మహేష్, ఉదయ్, నగేష్, ఉపేందర్, మల్లేశ్, హరీష్, సోమసత్తి, రమేష్, ప్రశాంత్, మహేష్, శ్రవణ్, నిఖిల్, సాగర్, మధు తదితరులు పాల్గొన్నారు.

**- జఫర్‌గడ్‌లో..:**

అయ్యప్పస్వామి హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వాములు డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో అయ్యప్పస్వాముల భక్తిమండలి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నరేష్‌పై పీడీయాక్టు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. హిందూ దేవుళ్లపై అనుచితవ్యాఖ్య చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దీని యెడల అయ్యప్పస్వామి ఆధ్వర్యంలో హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామకృష్ణ గురుస్వామి, సారయ్య, కొత్వాల కుమార్ గురుస్వామి, ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య, సింగారపు రమేష్, యుగంధర్ గుప్తా, సాంబరాజు అజయ్ మణి, రమేష్ పాల్గొన్నారు.

**-కొడకండ్లలో..:**

బైరు నరేష్ అనే వ్యక్తి అయ్యప్పస్వామిని కించపరిచే విధంగా మాట్లాడుతూ అయ్యప్పస్వామి జన్మరహస్యం గురించి అసభ్యకరంగా వ్యంగ్యంగా అపహాస్యం చేస్తూ మాట్లాడినందున దానిని ఖండిస్తు బైరి నరేష్‌మీద పోలీస్‌స్టేషన్‌లో మండల అయ్యప్పసేవాసమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తూ అతనిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గురుస్వాములు మేటి రాములు, శ్రీపాద ఆంజనేయులు, మెరుగు సోమేశ్వర్, ఐడియా శ్రీనుస్వామి, మామిడి మల్లయ్య, స్వాములు దూలం సతీష్, బుసాని సతీష్, మార్గం వంశీ, శివరాత్రి వెంకట్, రాష్ట్ర ఈజీఎస్ కమిటీ డైరెక్టర్ అందె యాకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, మియ్య అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.











# బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీచేసిన ఏసీపీ

*బచ్చన్నపేట, డిసెంబరు31 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లోని రిజిష్టర్లను కేసుల వివరాలను, ఎఫ్ఐఆర్ వివరాలను ఎస్ఐ నవీన్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పెరేడ్ పరిసర ప్రాంతాలు ఆహ్లాదకరంగా ఉండడంతో ఆయన వాటిని చూసి సంతోషం వ్యక్తం చేశారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. రాత్రి 12గంటల వరకు ఇళ్ల వద్దనే సంబరాలు జరుపుకోవాలని రోడ్ల మీదకు వచ్చి ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా ప్రవర్తిస్తే కేసులు తప్పవన్నారు. కొత్త ఏడాదిలో సీపీ ఆదేశాల ప్రకారం రోడ్లపై నెంబర్‌ప్లేట్‌లేని వాహనాలు తిరగకూడదని, ధర్నాలు, రాస్తారోకోలు అనుమతులు లేనిది చేయరాదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా నలుగురు పోలీసులకు రివార్డులను అందచేశారు. ఏసీపీ ద్వారా రివార్డులు పొందిన వారిలో బి.రాజు, భానుచందర్, జమాలోద్దీన్, విద్యాలక్ష్మీరెడ్డి, ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.






## మహేష్ కుటుంబానికి బిజేపి చేయూత

*మహముత్తారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



ఇటీవల పోలీస్ ఈవెంట్స్‌లో గుండెపోటుతో మరణించిన లింగమల్ల మహేష్ కుటుంబానికి బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కాగా శనివారం మహేష్ కుటుంబానికి శనివారం స్థానిక బిజేపి నాయకులు అందజేశారు. ఈసందర్భంగా మహేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈపరామర్శలో బిజేపి మండల అధ్యక్షులు పిలుమరి సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పసుల శివ, కిసాన్ మోర్చా అధ్యక్షుడ తాటి పోషం తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.ఒక లక్ష 116ల విరాళం అందజేత

*కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శనివారం కాటారం వార్డు మెంబర్‌ల సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మయ్య గౌడ్, అమ్మక్క దంపతులు రూ.ఒక లక్ష 116ల విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించింది. ఈకార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు కొట్టె శ్రీహరి, తోట జనార్ధన్, తోట వెంకటస్వామి, కొట్టె జనార్ధన్, తోట వెంకటస్వామి, అడువాల మొగిలి, మంత్రి ప్రభాకర్, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఎల్ఓసి అందజేత

*కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కందుల శివ గోవిందమ్మ రూ.1,50వేల ఎల్ఓసిని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకులు నాగరాజు హైదరాబద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. కిడ్నీ సమస్యతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా సహాయం కోసం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు తెలుపడంతో వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసిని మంజూరు చేపించినట్లు తెలిపారు.



## బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలి

**-రాస్తారోకో నిర్వహించిన అయ్యప్ప మాలాదారులు**

**-కొయ్యూర్ ఠాణాలో ఫిర్యాదు**

*మల్హర్‌రావు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*




అయ్యప్పస్వామిపై, హిందు దేవతలపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని అయ్యప్ప స్వామి మాలదారులు పలువురు హిందువులు మండలంలోని కొయ్యూరు ప్రధాన రహదారిపై శనివారం రాస్తారోకో, నిరసన కార్యక్రమం చేపట్టారు. బైరి నరేష్‌ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కొయ్యూర్ ఎస్ఐ నరేష్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..వరంగల్‌లో జరిగిన ఓసభలో హిందూ దేవతలపైన ఘోరమైన వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే హిందూ సమాజన ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. వెంటనే బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప మాలాదారులు పాలిశెట్టి నరేష్, కొండ సమ్మయ్య, కె.రాజబాపు, మల్లయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోసైటీ నిర్మాణానికి అందరూ సహకరించాలి

**-పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్**

**-రైతులకు మరిన్ని సేవలందించేందుకే పిఏసిఎస్ ముందడుగు**

*మహముత్తారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



మహముత్తారం మండలకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పిఏసిఎస్ సోసైటీ నిర్మాణ పనులకు అందరూ సహకరించాలని పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని సోసైటీ కార్యలయంలో డైరెక్టర్‌లతో కలిసి సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మండలకేంద్రంలో పిఏసిఎస్ గోదాం, కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు నాబార్డ్ నుండి నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, తహశీల్దార్ ఇచ్చినటువంటి స్థలంలో నిర్మాణంను చేపట్టడం జరిగిందన్నారు. పనులు సకాలంలో చేపట్టక కొన్ని ఆటంకాల వలన ఆగిపోయాయని తెలిపారు. ఇందుకుగాను సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని మట్లాడడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణం చేపడితే గోదాం నుండి చెడు వాసన వెదజల్లి ఇబ్బందులు ఎదురౌతాయని అనేక అపవాదు మాటలు వినవస్తున్నాయని అన్నారు. కానీ కింద భవనం కింద గోదాం, పైన కార్యాలయంను, బ్యాంకు బిల్డింగ్‌ను ఏర్పాటు చేసుకుంటామని, కింది స్థానం అంతా గోదాంలో పాడీ క్లీనర్‌లు, గన్నీ సంచులు, కాంటా బాట్లు ఇతరత్రా వస్తువులు స్టోర్ రూంగా మాత్రమే ఉపయోగిస్తామని తెలిపారు. దీంతో ఈప్రాంత ప్రజలకు, రైతులకు మరిన్నీ సేవలు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ఈవిషయంలో అందరూ పునరాలోచన చేసి భవన నిర్మాణానికి సహకరించి మండల రైతులందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్‌లు అల్లాఉద్దీన్, వేల్పుల సమ్మక్క, కంపె రాజయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నాయకపోడు సేవా సంఘం మండల కమిటీ ఎన్నిక

*మల్హర్‌రావు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



నాయకపోడ్ సేవా సంఘం నూతన మండల కమిటీని శనివారం మండలంలోని కొయ్యూర్ నాగులమ్మ ఆలయ ఆవరణలో ఆసంఘం జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గౌరవ అధ్యక్షునిగా గుంటి రామచంద్రం, మండల అధ్యక్షునిగా గొట్టం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా పెద్ది కొంరయ్య, ముంజం శంకర్, ప్రధాన కార్యదర్శిగా గుంటి శ్రీను, సహాయ కార్యదర్శిగా కోట శ్యామ్, కోశాధికారిగా గాదె రమేష్, ప్రచార కార్యదర్శిగా అరవెండి మహేందర్, సలహాదారులుగా ఊరవెద్ది వంశీ, వర్కింగ్ ప్రసిడెంట్‌గా తోట సతీష్, కార్యవర్గ సభ్యులుగా జంగా బాపు, కుర్రి రవి, కోలకాని సమ్మయ్య, కోట పవన్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు భూమయ్య, ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్ ఉన్నారు.

## డిఎస్‌పి ఉద్యమమే అణగారిన వర్గాలకు అండ

**-డిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహరాజ్**

*కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



భవిష్యత్ రోజుల్లో తెలంగాణలోని మూడు కోట్ల మంది బిసీ, ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాల ప్రజలకు అండదండగా డిఎస్‌పి ఉద్యమమే ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని డిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారథన్ మహరాజ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం కాటారం మండలంలోని బూడిదపల్లి, దేవరాంపల్లి, శంకరాంపల్లి క్రాస్ మీదుగా కాటారం మండలకేంద్రానికి చేరుకున్న స్వరాజ్య పాదయాత్ర సందర్భంగా గ్రామాలల్లో డిఎస్‌పి జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. డిఎస్‌పి జెండా భారత రాజ్యాంగాన్ని రక్షిస్తూ అణగారిన వర్గాలకు అండ అని మరోమారు ఉద్ఘాటించారు. తెలంగాణలె రెడ్డి, వెలమ దొరల పాలనకు స్వస్తి పలికి అణగారిని వర్గాలను అధికారంలోకి తీసుకు రావడం కొసమే పది వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేపట్టినట్లుగా పేర్కొన్నారు. భూమి సంపద రాజ్యం కేవలం రెండు శాతం ఉన్న అగ్రకులాల చేతిలోనే ఉన్నాయని ఇవి సబ్బండ కులాలకు సమానంగా పంపిణీ చేయబడ్డప్పుడే సామ్యవాద పాలన ఏర్పడుతుందని అది అట్ట అడుగు వర్గాలతోనే సాధ్యమవుతుందని అన్నారు. స్వరాజ్య పాదయాత్ర ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీలందరినీ ఏకం చేసి సబ్బండ వర్గాలని స్వరాజ్యాన్ని సాధించే దిశగా రాజకీయ ఓటు చైతన్యం చేస్తున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్ మహరాజ్, బీసీ సంక్షేమ సంఘం మంథని ఇంచార్జ్ దుర్కి కుమార్, పద్మశాలి సంఘం నాయకులు పోతన్న, కాటారం మండల అధ్యక్షులు శ్రీనివాస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బిఆర్ఎస్ వార్డు అధ్యక్షున్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణ 13వ వార్డు అధ్యక్షులుగా గండి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా క్యాంపు కార్యాలయంలో శనివారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ మంగళంపల్లి తిరుపతి అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు తాటి అశోక్, 12వ వార్డు అధ్యక్షుడు మేనం రాజేందర్, నాయకులు పుట్ట రవీందర్, జనగాం శ్రీనివాస్, బేత రమేష్, గండి చిరంజీవి, జోరు ఈశ్వర్, మోకిడి అశోక్, పోలవేని మహేందర్, జోరు రాజ్‌కుమార్, కొమురవెల్లి రాజేష్, గండి సంతోష్, బండారి సమ్మయ్య, బండారి కోమురయ్య పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ సాగర్

చిట్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త



మండలంలోని భావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన తోటకూరి రమణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డిలు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదర్చారు. వారివెంట గుర్రం చందు, తిరుపతి గౌడ్, కుమారస్వామి, బుర్ర తిరుపతి, క్యాతం రాజేందర్, మండల సత్యం, వెంకటేశ్వర్లు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## అయ్యప్పల శరణు ఘోషలతో మార్మోగిన పట్టాభిరామాలయం

### -శబరిమలైకి బయల్దేరిన అయ్యప్ప ధీక్షాపరులు

గణపురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



అయ్యప్ప మాలధారణ భక్తుల శరణు ఘోషలతో శ్రీ పట్టాభి రామాలయం మార్మోగి పోయింది. శనివారం ధీక్ష సమయం పూర్తి కావడంతో అయ్యప్ప మాలాధరణ భక్తులు బాబురావు గురు స్వామి చేతుల మీదుగా సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం 16మంది అయ్యప్ప మాలాధరణ భక్తులు ఇరుముడులను నెత్తిన పెట్టుకొని శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు వెంట రాగా అయ్యప్ప శరణు ఘోషల మధ్య ఊరేగింపుగా తరలి వెళ్లారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పద్మశాలీ కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలీ కులస్తుల కోసం కమిటీ హాల్, ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించటం జరుగుతుందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హామీ ఇచ్చారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గోనే భాస్కర్, ప్రధాన కార్యదర్శి భాగవతం బిక్షపతి ఆద్వర్యంలో పలువురు నాయకులు కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పద్మశాలీ కులస్తుల కోసం కమ్యూనిటీ హాల్, ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఈ విషయంలో ఎంఎల్ఎ స్పందించి రెవిన్యూ అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తౌటం ప్రభాకర్, రాచర్ల ప్రభాకర్, అంకం నర్సయ్య, వంగ నర్సయ్య, కుసుమ క్రిష్ణమోహన్, కుసుమ సుధాకర్, షేర్ కుమారస్వామి, పినిగాని నర్సయ్య, పల్నాటి రవీందర్, పాసికంటి శ్రీనివాస్, కూచన కిషన్‌ప్రసాద్, కళ్యానపు రమేష్, వంగర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆద్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

కోల్‌బెల్ట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త



భూపాలపల్లి సింగరేణి ఏరియాలో సేవా సమితి ఆద్వర్యంలో శనివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కృష్ణకాలనీ సేవా సమితి సభ్యుల ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంకు పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం అధ్యక్షత వహించగా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, సేవా అధ్యక్షురాలు మాదవి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో గడచిన కాలంలో నిర్వహించిన పలు వృత్తి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందని అన్నారు. నూతన సంవత్సరంను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలో పని చేస్తున్న కార్మిక కుటుంబాలకు, పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ కార్యదర్శి జిఎల్ వాసవిప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాం ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ ఉత్తమ్‌కుమార్, సేవా కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్‌పై పీడి యాక్ట్ నమోదు చేయాలి

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



హిందూ దేవుళ్ల, అయ్యప్పస్వామి పుట్టుకపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం అయ్యప్ప స్వాములు నడిరోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయ్యప్ప ఆలయం కమిటీ చైర్మన్ బండారి రమేష్ మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇష్టారీతిగా మాట్లాడిన బైరి నరేష్‌ను తక్షణమే అరెస్ట్ చేసి పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మన దేశంలో కోట్లాది మందికి ఆరాధ్యదైవమైన అయప్ప కారణజన్ముడని అటువంటి కనీస అవగాహన లేని నరేష్, రాజేష్ లాంటి వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కేసు నమోదు చేయాలని కోరుతూ స్థానిక పోలీస్‌లుకు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు ఓరం వాసు, మల్లేష్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, అనిల్, సురేష్, రాజేష్, ప్రశాంత్, సుధాకర్‌రెడ్డి, రాము, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మహిళా ఆచుకుని కనుక్కోని బంధువులకు అప్పగించిన పోలీసులు

### -రేగొండ పోలీసులను అభినందిస్తున్న ప్రజలు

రేగొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త

గత కొద్ది రోజుల క్రితం మతి స్థిమితం లేకుండా తప్పిపోయిన రేగొండ మండలంలోని మడతపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి లక్ష్మి(35) మతి స్థిమితం లేకుండా ఇంటి నుండి గత కొద్ది రోజుల క్రితం తప్పిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో రేగొండ పోలీస్ ఆధ్వర్యంలో గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి వాట్సప్ గ్రూప్‌లలో ఇట్టి సమాచారాన్ని పోస్ట్ చేయడం వల్ల భూపాలపల్లి మండలంలోని గుడాడుపల్లి గ్రామానికి చెందిన భోగి రాజ్యమల్లు మతిస్థిమితం లేకుండా తప్పిపోయిన మహిళలుగా గుర్తించి రేగొండ పోలీసులకు సమాచారం అందించడం వల్ల పోలీసులు తోణమే మహిళను పట్టుకొని గ్రామ సర్పంచ్ కుసుంభ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గ్రామంలో బంధువులు గ్రామస్థులు మతిస్థిమితం లేక మహిళ తప్పిపోయిన మహిళను అప్పగించినందుకు వారు పోలీస్ శాఖను అభినందించారు.

## గణపురంలో డ్రంక్ అండ్ డ్రైవ్

గణపురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎస్ఐ మ్యాక అభినవ్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టారు. మండలకేంద్రంలోని ప్రధాన రహదారులపై యువకులు మద్యం తాగి వాహనాలు నడిపిన, ట్రిబుల్ డ్రైవింగ్ నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. బహిరంగ ప్రదేశాలలో అల్లరి వాతావరణంలో పోలీసులను ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. యువకులు పెద్దలు ఎవరూ కూడా న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ తెలిపారు.



# బయ్యారం వాసి కేస సందీప్‌కు జాతీయ పోటోగ్రాఫీలో 2వ స్థానం

**బయ్యారం డిసెంబరు 31 ప్రభాతవార్త:**

జాతీయ స్థాయిలో అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అరకులో జరిగిన ఫోటోగ్రఫీ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారం మండలకు చెందిన ఫోటోగ్రాఫర్ కేస సందీప్ యాదవ్ తన ప్రతిభను ప్రదర్శించి రెండవ స్థానంను దక్కించుకున్నాడు.ఏపిఓవో ఖమ్మం ఫోటో అర్ట్స్ అద్వర్యంలో పదవ జాతీయస్థాయి వర్క్ షాపు ఈ నెల 27నుండి 30వ తేదీ వరకు ఎపిలోని అరకువ్యాలీలో జరిగింది.ఈ సందర్భంగా వర్క్ షాప్ లో బాగంగా జాతీయ స్థాయి ఫోటో కాంపిటేషన్ నిర్వహించారు.ఐదు బాగాలుగా విభజించారు.ఈ పోటిల్లో అర్టిస్టిక్ పోట్రోచర్ విబాగంలో బయ్యారంకు చెందిన కేస సందీప్ తన ఫోటో గ్రఫీ ప్రతిభను చూపించడంతో ఉత్తమప్రదర్శనతో రెండవ స్థానంలో నిలిచాడు.ఇందులో తన ప్రతిభను కనపర్చి రెండవ స్థానం దక్కించుకున్న సందీప్ తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమి సెక్రటరీవిశ్వధరరెడ్డి,కేపిఓ చైర్మన్ రావుల సునీత,అంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ సెక్రటరీ నాగరాజు,దేవరప్రహుఖ ఫ్యాకీల్టీబండి రమణ,ప్రముఖ ప్యాషన్ ఫోటో గ్రఫీ అగర్వాల్ చేతులమీదుగా ప్రశంసా పత్రమును అందుకునన్నాడు.పోటో గ్రఫీలో తన ప్రతిభను కనపర్చిజాతీయ స్థాయిలో రెంవ స్థానంను దక్కించుకున్న సందీప్‌ను బయ్యారం ఫోటో గ్రాఫిఅసోషియేషన్,సీనియర్ జర్నలిస్టు మద్దినేని గుట్టయ్య,మహబూబాబాద్ రియల్ స్టుడియో సతీష్,సింగారం రవి వివిద దినపత్రికల పోటో గ్రాఫర్లు శారదా స్టూడియో బ్రదర్స్ పేరడ కృష్ణ,రాజు మురళీ పసులేటి వెంకటేశ్వర్లు తదితరులు బయ్యారం మండల యాదవసంఘ నాయకులు బండారి మల్లయ్య,నద్దునూరి లింగయ్యలతో పాటు పలువురు అబినందిచారు.




# రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాపోటీల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు31 ప్రభాతవార్త :**

మండలంలోని చాగల్లు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవరి 12,13,14తేదీలలో నిర్వహించే 15వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాపోటీలలో క్రీడాకారులు అధికసంఖ్యలో పాల్గొనాలని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు స్టేషన్‌ఘన్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి కోరారు. ఈ మేరకు డివిజన్ కేంద్రంలో శనివారం క్రీడల వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కడియం ఫౌండేషన్ సహకారంతో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆశిస్సులతో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోటకూరి జగదీశ్వర్ యాదవ్, జనగాం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, జాయింట్ సెక్రటరీ తోటకూరి వెంకటేశ్వర్లు అనుమతితో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడలలో మొదటి బహుమతిగా రూ.ఒకలక్ష, ద్వితీయ బహుమతి యాభైవేల రూపాయలు, కాగా, మూడవ బహుమతి ముప్పైవేలు, నాల్గవ బహుమతి ఇరవై వేలు, ఐదవ బహుమతి పదిహేనువేలు, ఆరవ బహుమతి పదివేల నగదుతోపాటు ట్రోఫీలు అందచేయడం జరుగుతుందని వివరించారు. ఈ పోటీలలో పాల్గొను క్రీడాకారులు 9966868076 / 9701949689, 9010255898, 9963863436, 9966638001 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రజాక్ యాదవ్, స్వాగత్ యూత్ అధ్యక్షులు కూన రాజు, కడియం యువసేన అధ్యక్షులు ఎలమకంటి నాగరాజు, పొన్న రాజేష్, స్వాగత్‌యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# బైక్ దొంగ అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

## -రూ.2.25లక్షల విలువైన మూడు బైక్‌లు స్వాదీనం

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు31 ప్రభాతవార్త :**

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఆదర్శనగర్‌కు చెందిన బోయిన వాడ రాజు అతని స్నేహితులు శాఖ వంశీ, ఎండి.ఇలియాస్‌లు హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజేంద్రనగర్ పరిధిలో బైక్‌లు, సెల్‌ఫోన్‌లు దొంగతనం చేసేవారు. ఈ క్రమంలో వీరు స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, కాజీపేట పరిధిలో మూడు బైక్‌లను దొంగతనం చేయడం జరిగింది. నిందితుల్లో ఒకరైన బోయిన వాడ రాజును శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జివద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుకుని రూ.2.25లక్షల వివిలువైన మూడు బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏసీపీ డి.రఘుచందర్ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన రాజును అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో సీఐ ఎ.రాఘవేందర్, ఏఎస్ఐ రవీందర్, కానిస్టేబుల్ రవిప్రసాద్, కుమారస్వామి, గౌస్ పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి.. ఇద్దరికి గాయాలు

**జఫర్‌గడ్, డిసెంబరు31 ప్రభాతవార్త :**

మండలంలోని సాగరం క్రాస్‌వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ఇద్దరు యువకులకు గాయాలు అయ్యాయని ఎస్ఐ బి.మాధవ్‌గౌడ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని తిడుగు గ్రామానికిచెందిన గంగాదరి రమేష్(19) తోపాటు జఫర్‌గడ్ మండల కేంద్రానికి చెందిన మరో ఇద్దరు తాటికాయల అభిలాష్, తాటికాయల అచ్యుత్ తిడుగు గ్రామం నుంచి జఫర్‌గడ్‌కు పల్సర్ బైక్‌మీద వస్తుండగా సాగరం క్రాస్ వద్ద ఓవర్‌స్పీడ్‌తో అదుపుతప్పి ముగ్గురు కిందపడి గాయాలు కాగా, స్థానికులు వెంటనే వారిని జఫర్‌గడ్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన గంగాధరి రమేష్, తాటికాయల అచ్యుత్‌లను ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యంలో రమేష్ మృతిచెందాడని, అచ్యుత్‌కు చికిత్స జరుగుతున్నట్లు తెలిపారు. అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఆధునిక పద్ధతులతో వ్యవసాయం లాభదాయకం

**పాలకుర్తి, డిసెంబరు31 ప్రభాతవార్త :**

రైతులు ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే లాభదాయకంగా ఉంటుందని ఏడీఏ పరశురాం అన్నారు. శనివారం మండలంలోని ముత్తారం గ్రామంలో రైతు పొడిశెట్టి స్వామి పొలంలో నాటువేసే యంత్రంతో నాటు వేయడంతో నాటువేసే పొలాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రంతో నాటువేయడం వలన నాటు సులభంగా వేయడంతోపాటు సమయం ఆదా అవుతుందని అన్నారు. రైతులకు ప్రస్తుత కాలంలో కూలీల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ యంత్రాన్ని వాడి ఖర్చులు తగ్గించుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సరితకుమారి, రైతులు ఉన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# విద్యారంగ సమస్యలను గాలికివదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**జఫర్‌గడ్, డిసెంబరు31 ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను గాలికి వదిలేశాయని




ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు యాకన్ననాయక్, మండల కార్యదర్శి అర్జున్ అన్నారు. శనివారం మండలకమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ స్వతంత్ర్య ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విద్యారంగాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యారంగానికి కనీస నిధులు కూడా కేటాయించకఉండా కార్పోరేట్ శక్తులకు దేశాన్ని ముట్టచెపుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సహెర, ఆదర్ష్, లావణ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ను ఢీకొన్న మోటారు సైకిల్.. వ్యక్తి మృతి

**కొడకండ్ల, డిసెంబరు31 ప్రభాతవార్త :**

మండలంలోని గిర్నితండా సమీపంలో శుక్రవారం సాయంత్రం జనగామ-సూర్యాపేట ప్రధాన రహదారిపై ఆగివున్న ట్రాక్టర్ వెనుక భాగంలో మాణిక్యాపురం గ్రామానికి చెందిన రాగం కిష్టయ్య(38) మోటారు సైకిల్‌తో ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుడు కిష్టయ్యకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ కొమురెల్లి తెలిపారు.



# విద్యుత్‌షాక్‌తో వాటర్‌మెన్ మృతి

**కొడకండ్ల, డిసెంబరు31 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలో ఎస్సారెస్పీ కెనాల్‌లో వ్యవసాయ పనుల నిమిత్తం పెట్టుకున్న మోటారు మరమ్మతు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో సున్నపోజు శ్రీను(47) మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడు గ్రామపంచాయతీలో వాటంమెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# టివివి అధ్యక్షుడిగా శీలం ఉమేష్

**గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

తెలంగాణ వికలాంగుల వేదిక (టివివి) మండలశాఖ అధ్యక్షుడిగా గూడూరుకు చెందిన శీలం ఉమేష్‌ను నియమించారు. ఈమేరకు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సుతారి రమేష్ శనివారం నియామకపత్రాలు అందజేసారు. వికలాంగుల హక్కులు, సంక్షేమం, వారి అభివృద్ధిపై పోరాటమే లక్ష్యంగా ఏర్పడిన టివివి గూడూరు మండలశాఖకు నూతన కార్యవర్గ నియామకం చేపట్టినట్లు రమేష్ పేర్కొన్నారు. మండలశాఖ ఉపాధ్యక్షుడిగా మండలంలోని గుండెంగా గ్రామానికి చెందిన మాదాసి సుధాకర్ నియమిస్తూ కూడా శనివారం నియామక లేఖలు జారీ చేసారు.

# రాష్ట్ర విద్యావైజ్ఞానిక ప్రదర్శనపై సమన్వయ సమావేశం

*నిర్మల్, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాలనాధికారి సమావేశ మందిరంలో శనివారంరోజు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అలీతో కలిసి రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తి, అభిరుచి కలిగించేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని, మొదటిసారిగా రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించడానికి ఎంచుకోవడం, మన జిల్లాకు గర్వకారణం అని తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ప్రదర్శన నిర్మల్‌లోని కొండాపూర్‌లో గల సేయింట్ థామస్ పాఠశాలలో జనవరి 9 నుంచి 11వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభిస్తారని, ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఆయన తెలియజేశారు. 33జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులకు గైడ్ టీచర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, అన్నిశాఖల సమన్వయంతో పనిచేసి, జిల్లాకు మంచిపేరు తేవాలని సూచించారు. ముఖ్యంగా వచ్చిన వారికి వసతి, భోజన సదుపాయం ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, అన్ని సౌకర్యాలతో మంచి వసతి, భోజన సదుపాయం చేయాలని సూచించారు. ప్రదర్శన జరిగే మూడు రోజులు ప్రజాప్రతినిధులు అందరూ అందుబాటులో ఉండి, రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు, వచ్చిన వారికి వసతి, రవాణా సౌకర్యం వంటివి ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఈ మూడు రోజులు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖని, అలాగే ఆరోగ్యపరమైన సమస్యల నివారణకు ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలని, సంబంధిత శాఖలు తమ తమ ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటుచేయాలని అన్నిశాఖల వారిని కోరారు. 2 ప్రత్యేక టెలిస్కోపులు ఏర్పాటుచేసి ఉపాధ్యాయులు రాత్రి సమయంలో ఆకాశాన్ని వీక్షించే విధంగా సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఈ మూడు రోజులు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ట్రిపుల్ ఐటీ నుంచి ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రదర్శనల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మల్‌కు వచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మూడు రోజులపాటు అన్నిశాఖలు సమన్వ యంతో పనిచేసి విజయవంతం చేయాలని, జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ, రవాణాశాఖ, అగ్నిమాపకశాఖ, ఆరోగ్యశాఖల అధికారులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, మండల విద్యాధికారులు, సెక్టోరల్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికై నిరసన కార్యక్రమాలు

### - టియుడబ్ల్యూజె(ఐజెయు) సభ్యులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ అన్నారు. శనివారం రోజు నిర్మల్ పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో జర్నలిస్టులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజెయు జిల్లా అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్యలు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని జనవరి 2 సోమవారం రోజున జిల్లాస్థాయి నుంచి మండల స్థాయి వరకు యూనియన్ సభ్యులు, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట, డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట, అలాగే జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిరసన కార్యక్రమాలు తెలిపి ఆయా కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, కార్యదర్శి సట్ల హన్మాండ్లు, అసోసియేట్ కార్యదర్శి రషీద్ ఆలం, కార్యవర్గ సభ్యులు అమీన్ పటేల్, మోసిన్ బిన్ మహమ్మద్, అబ్దుల్ అజాం, జహీర్ అస్మి, అజాముద్దీన్, శేషగిరి రాజు, భోజన్న పాల్గొన్నారు.



కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సట్ల హన్మాండ్లు, కార్యవర్గ సభ్యులు అమీన్ పటేల్, మోసిన్ బిన్ మహమ్మద్, అబ్దుల్ ఆజాం, జహీర్ ఆస్మి, అజాముద్దిన్, శేషగిరి రాజు, భోజన్న, బఖ్యారి రవీందర్, కె.వెంకటస్వామి, పాల్గొన్నారు.

## 2023 కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఐజెయు అధ్యక్షులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ప్రముఖ ఉర్దూ దినపత్రిక దబాంగ్ సహపత్ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో టియుడబ్ల్యూజె(ఐజెయు) అధ్యక్షులు కొండూరి రవీందర్, ఎడిటర్ రషీద్ ఆలంలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి ఉర్దూ పత్రిక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ముందుముందు ప్రజల సమస్యల పరిష్కారంలో ముఖ్యభూమిక పోషించాలని



## రైతుబంధు వచ్చేలా చర్యలు తీసుకోండి

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ నియోజకవర్గంలోని కొందరు రైతులకు సాంకేతిక సమస్యల వల్ల రైతుబంధు రావడం లేదని, సమస్యని పరిష్కరించాలని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌ను శనివారం కలిసి విన్నవించారు. హైదరాబాద్‌లోని ఆయనను కలిసి రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం చెరువులు, కాలువలు రోడ్ల అభివృద్ధికి కొంత భూసేకరణ చేయగా సంబంధిత పట్టాలో మిగిలిన భూమికి రైతుబంధు రావడం లేదన్నారు. దీంతో రైతులు పంటపెట్టుబడి సహాయం కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులకు సంబంధిత నివేదిక ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని చీఫ్ సెక్రటరీ హామీనిచ్చారు.



# తొర్రూరు వార్త

## రేపటి నుంచి నిర్మల్‌లో అష్టాంగ యోగా కార్యక్రమం

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని నాయుడివాడలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అష్టాంగ యోగా కార్యక్రమం ఆదివారం నుంచి నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. 10 రోజులపాటు ఉదయం, సాయంత్రం రెండున్నర గంటల చొప్పున యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభోత్సవం ఉంటుందన్నారు.

## భీమన్నగుట్ట అన్యాక్రాంతంపై ముదిరాజుల దృష్టి

### - సంఘ భవనానికి 5 ఎకరాలు కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సుమారు 1000 ముదిరాజ్ కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ వారికి ఇంతవరకు కమ్యూనిటీ హాల్ కోసం కానీ, భీమన్న, పెద్దమ్మతల్లి దేవాలయాల నిర్మాణానికి అనువైన స్థలం ఉన్నప్పటికీ అది అన్యాక్రాంతం కావడంతో ముదిరాజుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మెన లక్ష్మన్న ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు రొక్కడి గంగన్న, దారవేణి రాము ముదిరాజ్‌లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు శనివారం రోజు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలిసి గాంధీపార్కులో తమకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. తాతముత్తాతల నుంచి తాము భీమన్న దుబ్బ పేరుతో ఉన్న ప్రస్తుత గాంధీపార్కులో భీమన్న దేవునితో పాటు పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహిస్తామని అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా కలెక్టర్ ఈ స్థలాన్ని గాంధీ పార్కుకు కేటాయించడంతో తమ దేవున్ని తాము పూజించుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా కలెక్టర్ జగన్‌మోహన్‌కు విజ్ఞప్తి చేయగా నాలుగు గుంటల స్థలాన్ని మాత్రమే గాంధీపార్కు అభివృద్ధి కమిటీతో చర్చించి అందజేయడం జరిగిందన్నారు. సర్వేనంబర్ 346/4లో సుమారు 151 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భీమన్న దుబ్బ ఇప్పటికే అన్యాక్రాంతం కాగా ప్రస్తుతం 20 నుంచి 26 ఎకరాల గాంధీపార్కులో పశ్చిమాన పాల కేంద్రంతో పాటు యోగశాలను ఏర్పాటుచేసుకున్నప్పటికీ ముదిరాజులకు సంబంధించిన ఈ స్థలంలో కనీసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణంకోసం అనుమతించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, ఎంపీ సోయంబాపురావు, ఎమ్మెల్సీ తమకు సహకరించాలని, దీనిపై రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టిసారించాలని కోరారు.

**మా భూమి మాకు కావాలే : ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు శివయ్య ముదిరాజ్....**

గాంధీపార్కులో ముదిరాజులకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సలెందర్ శివయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఇతర సామాజిక వర్గాల ప్రయోజనాలను కాపాడుతున్న ప్రభుత్వం తమకు ఈ భూమిని కేటాయించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. 100 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో తమ సామాజికవ వర్గానికి చెందిన భీమన్న దేవుని పండుగను జరుపుకుంటూవస్తున్నారని, ఈ భూమిపూ పూర్తిహక్కు తమకు ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం తమకు చెప్పకుండా ఇక్కడ గాంధీపార్కును ఏర్పాటుచేసి ముది రాజులకు తీరని అన్యాయం చేసిందన్నారు. భీమన్న దేవునికి చెందాల్సిన 5 ఎకరాలకు వెంటనే ఇప్పించాలని, లేనియెడల కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.



# జాతీయ రహదారిపై పూజలు

## మైసమ్మతల్లికి మళ్లీ మొక్కులు

## యాటలు బలిచ్చి పొలిమేరల్లో పొలి

## ప్రమాదాల నివారణకు వేడుకోలు

## మర్రిమిట్టలో చోటు చేసుకున్న ఘటన

*గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

మైసమ్మతల్లి దయ చూపి ఏడాది పాటు తమ గ్రామ శివారులో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా కాపాడిందంటూ మండలంలోని మర్రిమిట్ట వాసులు ఆ దేవతకు మళ్లీ పూజలు చేసారు. యాటపోతులు బలిచ్చి పొలిమేరల్లో పొలి చల్లారు. గత సంవత్సరం ఇదే రోజున (డిసెంబర్ 31) గ్రామ పొలిమేరల్లో మైసమ్మతల్లి చిత్రపటాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించిన గ్రామస్తులు తమకు మంచి ఫలితం రావడంతో శనివారం తిరిగి అదే ప్రక్రియ చేపట్టారు. నూతనంగా నిర్మించిన జాతీయ రహదారిపై ఉన్న ఈ గ్రామ శివారులో రెండు సంవత్సరాల క్రితం పలు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. రోడ్డు నిర్మాణం జరుగుతున్న తరుణంలోనే జరిగిన ఈ రోడ్డు ప్రమాదాల్లో పలువురు తమ ప్రాణాలు కోల్పోయారు. జాతీయ రహదారి నిర్మాణ కాం ట్రాక్ట్ కంపెనీకి చెందిన లారీయే ఓ ఆటోను ఢీకొట్టగా అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు దుర్మరణం చెందిన సంఘటన అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విశయం తెలిసిందే. ఆ తర్వాత కూడా ఎన్‌హెచ్‌పై వరసగా ప్రమాదాలు జరగడం, అవి కూడా మర్రిమిట్ట గ్రామ శివారులోనే జరగడం ఆ గ్రామస్తులను కలవిరపెసింది. గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రమాదాలు జరగకుండా ఏదైనా శాంతి చేయాలని నిర్ణయించి గ్రామానికి రెండువైపులా మైసమ్మతల్లి చిత్రపటాలు ఏర్పాటు చేసి పూజలు జరిపి యాటపోతులు బలిచ్చారు. అయితే ఆ తర్వాత ఈ యేడాది కాలంలో గ్రామ శివారులోని జాతీయ రహదారిపై ఎలాంటి భారీ ప్రమాదాలు చోటు చేసుకోకపోవడంతో ఇదంతా దేవతల దయే అంటూ విశ్వసించిన గ్రామస్తులు మళ్లీ శనివారం అదే తంతు కొనసాగించారు. మాజీ ఎంపిపి, సర్పంచ్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులతో కలిసి తిరిగి మైసమ్మతల్లికి పూజలు జరిపి యాటపోతులు బలిచ్చారు. దీనిని మూఢ నమ్మకంగా కొట్టిపారేసే వాళ్లు ఉన్నా ఎవరి నమ్మకం వారిదంటూ పలువురు అభిప్రాయపడ్డారు.



# గూడూరు వార్త




# ఘనంగా మాజీ జెడ్పీటీసి జన్మదిన వేడుకలు

*నెల్లికుదురు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

మండల మాజీ జెడ్పీటీసి సభ్యుడు, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ హెచ్ వెంకటేశ్వర్లు 47వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు స్థానిక ప్రభుత్వ విశ్రాంతి



భవనంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కాంగ్రెస్ ఓబీసి సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, మహబూబాబాద్ మాజీ జెడ్పీటీసి సభ్యుడు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లుతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పేద ప్రజలకు సేవలందిస్తూ తనదైన శైలిలో ప్రజాధరణ పొందుతున్న వెంకటేశ్వర్లు అభినందనీయుడన్నారు. భవిశ్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ జలకర యాలాద్రి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు నలుగు పూర్ణచందర్, ఓబీసి సెల్ మండల అధ్యక్షుడు వరిపల్లి పూర్ణచందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుళ్ల ప్రణయ్, గ్రామ అధ్యక్షుడు పల్లె యాకయ్యగౌడ్, పయ్యావుల భిక్షం, ఆకులకొమురయ్య, పులి శ్రీను పాల్గొన్నారు.

# గూడూరులో అయ్యప్ప స్వాముల నిరసన

*గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

నాస్తిక సంఘం నాయకుడి పేరుతో బైరి రమేష్ అయ్యప్ప స్వాములను, హిందూ దేవతలను కించ పరచే విధంగా వ్యాఖ్యానాలు చేయడాన్ని ఖండిస్తూ మండలానికి చెందిన అయ్యప్ప దీక్షా స్వాములు శనివారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు గురుస్వామి పానుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షా స్వాములు పట్టణంలో ప్రదర్శన నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం గూడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. హిందూ దేవతలను కించ పరుస్తూ మాట్లాడిన బైరు రమేష్‌ను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. అతతనిపై గూడూరు పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసు నమోదు చేయాలని కోరారు. ఇకముందు ఎవరైనా సరే హిందూ దేవతలను, భక్తులను కించ పరిచే విధంగా మాట్లాడినా, వ్యవహరించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు.



# రమేష్‌ను కఠినంగా శిక్షించాలి

*కేసముద్రం (ఇనుగుర్తి), డిసెంబర్ 31, ప్రభాతవార్త*

హరిహర సుతుడు అయ్యప్పస్వామి జన్మ వృత్తాంతంపై అనుచిత వ్యాఖ్యలతో హేళన చేసిన బైరి రమేష్‌ను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని



ఇనుగుర్తి మండలానికి చెందిన అయ్యప్పదీక్షా స్వాములు డిమాండ్ చేసారు. ఈమేరకు ఇనుగుర్తి అంబేద్కర్ సెంటర్‌లో అయ్యప్పస్వాములు శనివారం ధర్నా నిర్వహించారు. బస్సులను నిలిపి నిరసన తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అయ్యప్పస్వామిని ఎంతో భక్తి శ్రద్దలతో పూజించి పవిత్ర శబరి క్షేత్రంలో మకరజ్యోతి దర్శనం చేసుకొని దీక్షలు విరమిస్తారని అన్నారు. హిందూ మతాన్ని కించపరచే విధంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, పెద్ద వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీరాం, చందర్, వీరేష్‌లతో పాటు పలువురు మాలధారణ స్వాములు పాల్గొన్నారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# కుల గణనతోనే సామాజిక న్యాయం

*కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

దేశంలో కుల గణన తోనే బిసిలకు సామాజిక న్యాయం చేకూరుతుందని సామాజికవేత్త డాక్టర్ పి.అశోక్ అన్నారు. జనాభా గణన సెన్సస్‌లో బిసిల అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేస్తూ ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమంలో భాగంగా శనివారం కేసముద్రం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బిసిల లెక్క తెలితేనే రాజ్యాంగపరంగా అందాల్సిన హక్కులు అందుతాయన్నారు. సెన్సస్‌లో బిసిల కుల గణన అంశంపై సంఘటితంగా పోరాడాలన్నారు. ఇందు కొరకు బిసి సమాజిక వర్గాలన్నీ ఏకం కావాలన్నారు. బిసిల కుల గణన చేపట్టని తీరుకు జాతీయ జనాభా గణన కార్య క్రమానికి బిసిలందరూ సహాయనిరాకరణ చేపడతామన్నారు. ఇవే అంశాలను పోస్టు కార్డులపై రాసి ప్రధాన మంత్రికి పోస్టు చేసారు. కార్యక్రమంలో వివిధ బిసి సంఘాల నాయకులు చాగంటి కిషన్, ల్లం వెంకన్న, మాద కొమురయ్య, సామల మల్లేష్, శ్రీనివాస్, అలీ, వెంకన్న, ప్రసాదరావు, రామయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు




# ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి

*గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

మండలంలో రెండు మాసాల పాటు నిర్వహించిన నూతన ఓటర్ల నమోదు ప్ర క్రియకు సంబంధించి మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య బిఎల్‌ఓలను ఆదేశించారు. గూడూరు తహసీల్ కార్యాలయంలో శనివారం మండలంలోని బిఎల్‌ఓలతో నిర్వహించిన సమావేశంలో వారు చేపట్టిన ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. వచ్చే ఓటరు దినోత్స వం నాటికల్లా ఈ ప్రక్రియను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని కోరారు. ఓటర్ల జాబితాలో వికలాంగులను కూడా గుర్తించి నమోదు చేయాలని సూచించారు. 2024 జనవరి నాటికల్లా ఓటు హక్కు వయసు వచ్చే యువకుల నుండి కూడా ధరఖాస్తులు తీసుకొని భద్రపరచాలని ఆర్డీఓ ఈ సందర్భంగా బిఎల్‌ఓలను కోరారు. తొలగింపులు, నమోదులు, ఆధార్ సీడింగ్ చేసిన తీరును పరిశీలించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ అశోక్‌కుమార్‌తో పాటు సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.



# గుర్తింపుకార్డుల కొరకు పేర్లు నమోదు చేసుకోవాలి

*కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

మండలంలో పని చేస్తున్న భవన నిర్మాణ రంగ కార్మికులు కార్మికశాఖలో తమ పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు పొందాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్క మురళి కోరారు. కార్మికశాఖ ద్వారా అమలు చేస్తున్న పలు సంక్షేమపథకాలలో లబ్ది పొందేందుకు ఈ గుర్తింపు కార్డులు ఉపయోగపడతాయన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం, వివిధ సందర్భాలలో ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందవచ్చన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్టు

*కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్‌నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసారు. ప్రగతిభవన్ ముట్టడికి ఇక్కడి నుండి తరలి వెళ్లకుండా శనివారం తెల్లవారు జామున్నే పోలీసులు యూత్ నాయకులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత స్వంత పూచికత్తుపై విడుదల చేసారు. అరెస్టయిన వారిలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ముజీబ్‌అక్తర్‌తో పాటు స్థానిక నాయకులు కోదండపాణి, ఎండి సమీర్, బానోతు రాకేష్‌లు ఉన్నారు.



# క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

## -ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు31 ప్రభాతవార్త :*

ప్రతీ క్రీడాకారుడు జాతీయస్థాయిలో రాణించాలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. కడియం ఫౌండేషన్ సహకారంతో కడియం యువసేన ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని నమిలిగొండ గ్రామ శివారున నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ పోటీల క్రీడాస్థలాన్ని ఎమ్మెల్సీ శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. అందులో భాగంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించాలనే తలంపుతో కడియం ఫౌండేషన్ తరుపున ఈ మెగా పోటీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. క్రీడల వల్ల క్రీడాకారులకు మానసిక ఉల్లాసంతోపాటు వారి మధ్య స్నేహాభావం ఏర్పడుతుందన్నారు. గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడి జాతీయస్థాయిలో రాణించాలని తెలిపారు. జనవరి 6వ తేదీన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమం ఉందని కడియం తెలిపారు. పదిహేడవ రోజుకు చేరుకన్న క్రికెట్ పోటీలను గర్మిలపల్లి, ఉప్పుగల్లు, రఘునాథపల్లి గ్రామాల సర్పంచ్‌లు గండి మల్లికాంబ, సర్పంచ్ గాదెపాక సువర్ణ, బొమ్మినేని శ్రీదేవి శనివారం టాస్‌వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదె వెంకన్న, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, జిల్లా నాయకులు కోతి రాములు, బూర్ల శంకర్, బానోతు రాజేష్‌నాయక్, గాదెపాక అయోధ్య, సుధాకర్‌బాబు, గండిరమేష్, హఫీజ్, కడియం యువసేన అధ్యక్షులు ఎలమకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర

*రేగొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సిఎంఆర్‌ఎప్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. అనంతరం వారు



మాట్లాడుతూ..రూ.12లక్షల62వేల విలువ గల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను 34మంది లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా చెన్నాపురం గ్రామానికి బిఆర్‌ఎస్ పార్టీ క్రీయాశీలక కార్యకర్త కునూరు శ్రీనివాస్ వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కిందపడి మరణించగా బారత(తెలంగాణ) రాష్ట్ర సమితి పార్టీ ద్వారా వచ్చిన రూ.2లక్షల ఆర్థిక సహాయంను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పున్నం లక్ష్మి-రవి, మండల ప్రత్యేకాధికారి సామిల్, ఎంపిడిఓ జి.సురేందర్ గౌడ్, తాసీల్దార్ షర్ఫుద్దీన్, పిఏసిఎస్ ఛైర్మన్ విజ్జన్ రావు, సీనీయర్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, అమ్ముల రాజయ్య, చింతం కిరణ్, రఘుసాల తిరుపతి, బాధితుల కుటుంబ సభ్యులు, వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# నేరాల అదుపులో పోలీసులు సఫలం

## జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి

*భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

జిల్లా పోలీసులు ప్రజల రక్షణ ద్యేయంగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని, జిల్లాలో నేరాలు అదుపులో ఉన్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఒక ప్రకటనలో పోలీస్ వార్షిక నివేదికను విడుదల చేశారు. సంవత్స ర కాలంగా జిల్లా పోలీసులు అందించిన సేవలను కొనియాడారు. గోదావరి, ప్రాణహిత పుష్కరాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సమర్ధవంతంగా నిర్వహించారని, గోదావరి వరదల సమయంలో అహర్నిషలు కృషి చేయటం జరిగిందన్నారు. కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగంగా పలిమెల మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలకు అండగా నిలిచామని, జిల్లాలో మావోయిస్టులు ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో ఏడాది కాలంలో మెటార్ వెహికిల్ యాక్ట్ కింద 34530 కేసుల్లో రూ. 1,03,51, 315, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 776 కేసుల్లో 74 మంది నిందితులను కోర్టు ముందు హాజరు పరచామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో 165 కేసులు నమోదు కాగా 73 మంది చనిపోగా, 161 మంది గాయపడ్డారని, గేమింగ్ కేసులు 39 నమోదు అవగా 2,71,985 నగదును స్వాధీనం చేసుకోని 294 మంది నిందితులను కోర్టు ముందు హాజరు పరచినట్లు, ఎక్స యిజ్ కింద 6 కేసులు నమోదు కాగా 55 లీటర్ల గుడంబా, 3185 కేజీల నల్లబెల్లం, 12 కేజీల పటిక, ఆరు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, ఐడి లిక్కర్ కేసుల్లో 161 కేసులు నమోదు కాగా 1779 లీటర్ల మద్యం, 71750 విలువ, నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నామని, లోక్ అధాలత్‌లో 104 కేసుల్లో రాజీపడగా 26 మంది నేరం ఒప్పుకోగా జరిమానా విధిం చటం జరిగిందని అన్నారు. 269 నాన్ బేయిలబుల్ వారెంట్‌లు జారీ చేయటం జరిగిందని, 818 కేసులు నమోదు చేశామ న్నారు. 9 గంజాయి కేసుల్లో 1,02,000 విలువ గల 8 కీలోల ఎండు గంజాయి 24 మందిని అరెస్ట్ చేశామని, 67 పీడీఎస్ రైస్ కేసుల్లో 1692 పిడిఎస్ బియ్యంను సీజ్ చేసి 101 మందిని అరెస్ట్ చేశామని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం 21 మందిపై సస్పెక్ట్ షీట్స్, 16 మందిపై రౌడి షీట్స్ ఓపెన్ చేయటం జరిగిందన్నారు. 69 దొంతనాలు జరుగగా అందులో 37 కేసులను చేదించి దొంగిలించిన సొత్తు విలువ రూ. 45,22,726 రికవరి చేసిన సొమ్ము రూ. 15,72, 830 చేసి 356 శాతం నమోదు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1401 కొత్త సీసీ కెమెరాలను ప్రారంభించటం జరిగిందని, వాటికి డిస్ట్రిక్ కమాండ్ అండ్ కంట్రోల్‌కు అనుసందానం చేశామని, జిల్లాలో ఒక కంట్రీ మెయిడ్ పిస్టల్‌తో పాటు రెండు లైవ్ రౌండ్ బుల్లెట్‌లను స్వాధీనం చేసుకున్నామని, అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 1000 జరిమాన, మర్డర్ కేసులో జీవిత కారాగార శిక్ష, పట్టపగలు దోపిడి కేసులో 10 నెలలు జైలు శిక్ష, అత్యాచారం కేసులో నాలుగు నెలల జైలు శిక్ష పడిందని ఎస్పీ సురేందర్‌రెడ్డి వివరించారు.



# పంచాయతీ సిబ్బందితో కలెక్టర్ ఆత్మీయ సమ్మేళనం

## ములుగు గ్రామపంచాయతీ సిబ్బంది సేవలు భేష్

## ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

*ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

ములుగు గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అభినందనలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతి ఆవరణలో సర్పంచ్ బండారి నిర్మల అధ్యక్షతన నిర్వహించిన పంచాయతీ సిబ్బంది అధికారులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకమండలి సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉందని సిబ్బంది ఆరోగ్యాలను కాపాడుకుంటూ పనిచేయాలని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డు కోసం అదనంగా స్థల సేకరణ చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఆతీ ్మయ సమ్మేళనంలో పాల్గొన్న కలెక్టర్ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, డివిజన్ పంచాయతీ అధికారి దేవరాజు, మండల అభివృద్ధి అధికారి ఇక్బాల్, గ్రామపంచాయతీ కార్యదర్శి సిరంగి మహేందర్, ఉపసర్పంచ్ వంగ సుమలత, పాలకమండలి, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం

*భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భూపా లపల్లి మండలంకు చెందిన 47 మంది లబ్ధిదారులకు రూ47,05,452, కళ్యాణలక్ష్మి, షాధీముభారక్ 12 మంది లబ్ధిదారులకు రూ. 5,09,500 చెక్‌లను అందజేశారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లా డుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథ కాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా కళ్యాణలక్ష్మి, షాధీముభారక్ వంటి పథకాల ద్వారా పేదింటి ఆడ పడచులకు రూ. 1,00,116లను అందజేయటం జరుగుతుందని అన్నారు. మహిళల సంక్షేమంకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, రాష్ట్రంలోని మహిళల సంక్షేమంకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజా సంక్షేమం తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమని ఇందుకోసం పేద కుటుంబంలో చికిత్స పొందిన వారికి సైతం వైద్య ఖర్చులను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి ఇక్బాల్, మున్సి పల్ చైర్ పర్స న్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఎంపిపి మందల లావణ్య, నాయకులు తాటి అశో క్, కళ్లెపు రఘుపతిరావు, బిబిచారి, మంతెన రాజేష్, పెరుమాండ్ల తిరుపతి,



ముంజాల రవిందర్, జక్కం రవికుమార్, బద్ది సమ్మయ్య, కుర్మిల్ల శ్రీని వాస్, వెన్నంపల్లి క్రిష్ణమూర్తి, దార పూలమ్మ, కటకం జనార్ధన్ పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

*భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

జిల్లాలోని ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసే దిశగా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు అవసరమైన స్థలాల ఎంపికపై తహసీల్దార్‌లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 241 గ్రామాల్లో గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 212 గ్రామాల్లో సంబందిత స్థలాలను ఎంపిక చేశామని, మరో 20 చోట్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, మరో 9 చోట్ల ఎంపిక చేయాల్సి న అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులు, విద్యార్థులకు మానసిక శారీరక ఎదుగుదల కోసం క్రీడా ప్రాంగణాలు ఉపయోగపడతాయని, ఇందు కోసం ఎకరం భూమిని గుర్తిం చాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థల సేకరణ విషయంలో ఇబ్బ ందులు ఎదురవుతే వాటి పరిష్కారంకోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను 15 రోజులలో పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు.

